ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 03, ఫిబ్రవరి 2023 16 పేజీలు



## నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ రవిచంద్ర



-అమరావతి హైవేపై సవరణలకు వినతి
-ఖమ్మం కలెక్టరేట్ వద్ద అలైన్‌మెంట్ మార్చండి
-సూర్యాపేట వద్ద అండర్ పాస్ నిర్మించండి

16లో..




# అమలుకు నోచని.. హామీ!

ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలు
పే స్కేల్ జీవో విడుదలకు డిమాండ్
ఆందోళనలకు సిద్ధమవుతున్న విఆర్ఏలు

**ఖమ్మం కలెక్టరేట్, ప్రభాతవార్త :** విఆర్ఎల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కావడం లేదు. పలు దఫాలుగా ఆందోళనలు చేపట్టినప్పటికీ పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం హామీ ఇస్తుందే తప్ప అమలు జరపడం లేదు. చాలీచాలని వేతనాలు. పే స్కేల్ లేదు. పదోన్నతులు కల్పించడం లేదు. అధిక పనిభారం. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని 2017 నుండి దశల వారీగా ఆందోళన చేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎదుగుదల లేకుండా ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. గ్రామాల్లో రెవిన్యూశాఖకు సంబంధించి ఏ సమస్యలు ఉత్పన్నమైనా ముందుగా అధికారులకు తెలియ పరిచేది విఆర్ఎలు. ఆ తరువాత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారు.గ్రామాల్లో కీలక పాత్ర వహిస్తున్న తమ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో..

సమస్యలు పరిష్కరించాలని 2022, జూలై 25న రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు సమ్మె ప్రారంభించారు. అదే సంవత్సరం అక్టోబర్ 12 వరకు 80 రోజుల పాటు సమ్మె చేశారు. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు సమ్మెకు మద్దతు ప్రకటించి న్యాయపరమైన విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె ఉధృతమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి మునుగోడు ఉప ఎన్నిక అవగానే ఇచ్చిన హామీ అమలు చేస్తామని సమ్మెను విరమింపజేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఆర్ఎలకు పే స్కేల్ ఇచ్చేందుకు జీవో జారీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదు. దీంతో మరోమారు ఆందోళన చేసేందుకు విఆర్ఎలు సిద్ధమవుతున్నారు. ఫిబ్రవరి 3 నుండి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున సదరు సమావేశాల్లోనైనా ఇచ్చిన హామీ అమలు చేస్తూ జీవో జారీ చేయాలని విఆర్ఎలు

# ఆపరేషన్ పొంగులేటి

అశ్వారావుపేట Aswaraopeta

పరేషాన్‌లో బిఆర్ఎస్ క్యాడర్
చాపకింద నీరులా పాకుతున్న అసమ్మతి
భూకంప కేంద్రం చంద్రుగొండ
మెచ్చాకి వ్యతిరేకంగా సమీకరణలు
అశ్వారావుపేట నియోజకవర్గంలో ఊపందుకున్న రాజకీయం
ఎంఎల్ఏ వెంటే అశ్వారావుపేట ఎంపిపి జల్లిపల్లి

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అధికార బిఆర్ఎస్‌ని నిట్టనిలువునా చీల్చిఛెండాడేందుకు.., తెరచాటు మంత్రాంగాలు ఊపందుకున్నాయి. పైకి అంతా బానే ఉందిలే అనుకుంటున్న ఆ పార్టీని..,లోలోపల ప్రాణాంతక అసమ్మతి వ్యాధి తొలిచివేస్తున్నట్లు తాజా పర్యవసానాలను నిశితంగా గమనిస్తున్నవారికి మాత్రమే బోధపడతాయి. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో., మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి "ఆపరేషన్ పరేషాన్" మొదలై పోయింది. చాపకింద నీరులా ఆయన తన రాజకీయ చతురతతో., ఇప్పటికే నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో బిఆర్ఎస్‌లో పేరుకుపోయిన తీవ్ర అసమ్మతిని, తనకు అనుకూలంగా మలచుకునే వ్యూహంచురుగ్గా సాగుతున్నది.

వివరాలు 2లో..



## పొంగులేటిపై షికార్లు చేస్తున్న పుకార్లు నమ్మొద్దు

ఖమ్మం, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల వేదికగా ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న పుకార్లు నమ్మొద్దని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి కోరారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలానా పార్టీలో పలానా తేదీలో చేరబోతున్నారంటూ పలు రకాల సందేశాలు సోషల్ మీడియా మాధ్యమాల్లో దర్శనమిస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతానికి పార్టీ మార్పుపై పొంగులేటి ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదని పేర్కొన్నారు. భవిష్యత్‌లో పార్టీ మార్పునకు సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకోవడం అంటూ జరిగితే కచ్చితంగా ఉమ్మడి జిల్లాలోని తన అభిమానులకు, కార్యకర్తలకు సభాముఖంగా తెలియజేస్తారని తెలిపారు. అప్పటి వరకు పొంగులేటిపై వస్తున్న అసత్యపు ప్రచారాలు నమ్మొద్దని, ఆ వార్తలను కార్యకర్తలు కూడా ఖండించాలని పేర్కొన్నారు. అదలా ఉండగా ఈ విషయమై పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా స్పందించారు. పార్టీ మార్పుపై



16లో...

## ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



9లో...

## ఎదురుగుట్టలో పోటెత్తిన భక్తజనం

-గద్దెపై కొలువుతీరిన సారలమ్మ
-పూనకాలతో ఊగిపోయిన దేవరబాలలు
-గిరిజన పూజారులచే విశేష పూజలందుకున్న సమ్మక్క సారలమ్మ దేవతలు

# ఆపరేషన్ పొంగులేటి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సెగ్మెంట్‌లోని పొంగులేటి ప్రధాన అనుచరులైన మెరికల్లాంటి పదిమంది ప్రముఖులు ఆపరేషన్ ఆకర్ష్‌ని కొనసాగిస్తున్నారు. ఇది రాజకీయం. ఎత్తులు పై ఎత్తులు ఆపై చిత్తు చేయడాలు ఇలా బోలెడంటాయి. ప్రతీ మండలంలో బిఆర్‌ఎస్‌లో అనేక కోణాల్లో చిక్కగా పేరుకున్న అసమ్మతి సాకుగా ప్రత్యర్థి వర్గం క్యాష్ చేసుకునే పనిలో ఉంది. అందుకు ఊతమిస్తున్నది ఇదే అధికార పార్టీ పోకడలని చెప్పడానికి ఏమాత్రం సంకోచించక్కర్లేదు. ఒకరకంగా అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని అధికార పార్టీలో ఏర్పడుతున్న భూకంపం రిక్టర్ స్కేల్‌మీద 8 పాయింట్లు దాటిపోయింది. దీనికి కేంద్రం చండ్రుగొండ మండలం. మొన్న ఆదివారం నాడు ఆ మండలంలోని నాయకులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఎంపిపి పార్వతి, సొసైటీ అధ్యక్షులు చంద్రరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు భోజ్యానాయక్, రైతుసమన్వయ నాయకులు కృష్ణారెడ్డి, పలువురు పార్టీతరపున గెలిచిన ప్రజాప్రతినిధులు ఒకచోట సమావేశం పెట్టి మరీ..,ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావుమీద బహిరంగ అసమ్మతిని వ్యక్తం చేయడం అనేది అంత తేలిగ్గా తీసుకోవాల్సిన అంశంమాత్రం కానేకాదు. నేరుగా నాగేశ్వరరావు వ్యవహారశైలిమీద వారు తిరుగుబాటు చేశారు. దళితబంధు పథకంలో లబ్దిదారుల ఎంపిక కోసం పెద్దఎత్తున లంచాలు దిగమింగుతున్నారనేది వారి ప్రధాన ఆరోపణ. అంతేకాదు ఎంఎల్ఎ బంధువులు కొందరు చేరి నియంతృత్వ విధానాలను అవలంబిస్తున్నారని కూడా నిందించారు. ఇప్పటికైనా సరిదిద్దుకోకపోతే..,పొంగులేటి తో వెళ్ళిపోతామని హెచ్చరించారు. ఈ సంఘటన దావానలంలా వ్యాపించింది. ఇంటిలిజెన్సీ కూడా ఆరా తీసి నివేదిక పంపినట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. ఈ ఆరోపణలపై ఎంఎల్ఎ వర్గం కనీసం ఖండించినట్లు లేదు. చండ్రుగొండ లీడర్లు చెప్పిన విషయాలు అవాస్తవమనో, లేదా వారి అసమ్మతిని చల్లార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామనో, చిన్నవిషయాన్ని పత్రికలవారు పెద్దదిగా చేసి అల్లరి చేస్తున్నారనో, ఇందులో ఏదీ కూడా జరిగినట్లు కనిపించలేదు. సమావేశం పెట్టిన అసమ్మతి వాదులను ఒకచోటకు పిలిచి ఈ సంక్షోభాన్ని చల్లార్చి ఉండాల్సిందనే అభిప్రాయాలు పార్టీలోని పెద్దలనేకమంది నుంచి వ్యక్తమవుతున్నాయి.

**6వ తేదీన పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం :**

ఈనెల 6 వ తేదీ సోమవారం నాడు అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం దమ్మపేటలో ఏర్పాటయింది. వాస్తవానికి ఇది 9 న జరగాల్సి ఉండగా..,మూడురోజుల ముందుకి ప్రిపోన్ చేయగా, దీన్ని విజయవంతం చేసేందుకు ఆయన అనుచరులు ప్రతిష్టాత్మకంగా ప్రయత్నిస్తున్నారు. చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ఎంపిపిలతో పాటు, పలువురు జడ్‌పిటిసి సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఇంకో ఆసక్తికర సమాచారం బయటికొచ్చింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాపరిషత్ ఛైర్మన్ విషయంలో..,భవిష్యత్తులో కొందరు జడ్‌పిటిసిల సాయం అవసరపడుతుందని, ఆమేరకు ఈ శ్రీనివాసరెడ్డి వర్గం ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఒక ప్రజాప్రతినిధి ప్రభాతవార్తతో చెప్పారు. ఐతే మండలాధ్యక్షుడు జల్లిపల్లి.శ్రీరామమూర్తి మాత్రం..,తాను ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావుకి విధేయుడిగా మిగిలిపోతానని చెప్పారు.

# నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, ప్రభాతవార్త**

కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీతో గురువారం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భేటీ అయ్యారు. పార్లమెంట్ ఆవరణలో గురువారం గడ్కరీని కలిసి పలు జాతీయ రహదారుల సమస్యలపై ఎంపీ నివేదించారు. ఖమ్మం మీదుగా వెళ్లే నాగపూర్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే అలైన్‌మెంట్‌ను ఖమ్మం కలెక్టరేట్ వద్ద మార్చాలని కోరారు. ప్రతిపాదిత హైవే మార్గం సమీకృత కలెక్టరేట్ మధ్య నుంచి వెళుతుందని, అది రాకపోకలకు అసౌకర్యంగా ఉండటం చేత ఆ మార్గాన్ని మార్చి కలెక్టరేట్ వెనుక నుంచి వెళ్లేలా సవరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే హైవేపై ఖమ్మం, విజయవాడ మార్గం నుంచి వచ్చే వాహనాలు సూర్యాపేట వద్ద కలిసే మార్గంలో అండర్‌పాస్ నిర్మించాలని, జాతీయ రహదారి 65పై చౌటుప్పల్ మండలం తుఫ్రాన్ పేట్ వద్ద కూడా అండర్ పాస్ మంజూరు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించి ఎంపీ ప్రతిపాదనలపై సత్వర చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

# పొంగులేటిపై షికార్లు చేస్తున్న పుకార్లు నమ్మొద్దు

**(మొదటి పేజీ తరువాయి...)**

వస్తున్న ఊహాగానాలను నమ్మొద్దని ఆయన పిలుపునిచ్చారు. తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాల మేరకే తన భవిష్యత్ నిర్ణయముంటుందని ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదని కూడా ఆయన మీడియాతో అన్నారు.

# పీఎంఈజీపీ పథకంతో ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమగా విలసిల్లాలి



ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమగా విలసిల్లాలనేదే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో యువతీ యువకులకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపి) పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ యువతి యువకులు ఉన్నత చదువులు చదివి పారిశ్రామిక రంగంలో రాణించాలని ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం చేయూత అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఏర్పడిన తరువాత గత మూడు సంవత్సరాలుగా అనేక రకాలుగా అభివృద్ధి జరుగుతుందని, దానికి సంబంధించిన పలు చిన్న తరహా సేవా, పారిశ్రామిక కార్యకలాపాలు ఏర్పడుటకు అనువుగా ఉందన్నారు. వీటిని పీఎంఈజీపి ద్వారా విస్తృతంగా ఏర్పరుచుకొని ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు ఉపయోగించుకొని యువతీ యువకులు ఉపాధి పొందాలని కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడానికి పలు కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. ఐటిడిఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పీఎంఈజీపి ద్వారా అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ రంగం, టూరిజం, డిజిటల్ ఇండియా మోడల్ సిఎస్‌సి కేంద్రాలు, ఇతర సేవా రంగంలో యూనిట్లు ఏర్పాటుకు అనేక అవకాశాలు ఉన్నందున పీఎంఈజీపి ద్వారా స్వయం ఉపాధి యూనిట్‌లు ఏర్పరుచుకోగలరని సూచించారు. ఉన్నత విద్యనభ్యసించిన పారిశ్రామిక రంగంలో రాణించాలనే యువతకు చేయూతనిస్తుందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకాన్ని జిల్లా పరిశ్రమల శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు సంయుక్తంగా అమలుకు పనిచేస్తున్నాయని అన్నారు. సూ క్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తూ పారిశ్రామిక, సేవా రంగాల్లో బ్యాంకుల ద్వారా రుణాలకు మంజూరు చేసి యువతకు తోడ్పాటు అందిస్తోందని వివరించారు. ఈ పథకానికి 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, తయారీ రంగ, పరిశ్రమలకు రూ. 50 లక్షల లోపు, సేవా రూ. 20 లక్షల లోపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చునని, ఎస్సీ ఎస్టీ ఓబిసి, దివ్యాంగులు మహిళలకు 5 శాతం, జనరల్ అభ్యర్థులు 10 శాతం, తొలుత పెట్టుబడి వ్యయంగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ పథకం ద్వారా వ్యవసాయం, సేవలు, మినరల్ వాటర్, నిర్మాణ రంగ, ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ఆదరణ బాగుందని, జిల్లాలో అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. పరిశ్రమలు రుణాన్ని 3 నుంచి 7 ఏళ్ల లోపు లబ్దిదారుడు చెల్లించుకునేందుకు అవకాశం ఉంటుంది. వివిధ రకాల శాఖల సహకారంతో అవగాహన చేపడుతున్నామని, లబ్దిదారులు మూడేళ్ల పాటు యూనిట్ నడపలేకపోతే రాయితీ రద్దు చేసే అవకాశం ఉందని, బ్యాంకులు సైతం రుణాలు మంజూరు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని వివరించారు. రానున్న రోజుల్లో పీఎంఈజీపి కి మరింత ఆదరణ పెరిగేందుకు వీలుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 100 మంది నిరుద్యోగ యువతకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోడల్ సిఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాలకు అనుమతులు మంజూరీ చేయనున్నామని కలెక్టర్, పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పీఎంఈజీపి జిల్లా నోడల్ అధికారులు అశోక్ కుమార్, రాజేశ్ కుమార్, ఏపీడీ శ్రీనివాస్, బిసి కార్పోరేషన్ డిఓ శ్రీ లక్ష్మణ్, డీపీఎం సతీష్, ఏపీఎం రవి, మోడల్ సిఎస్‌సి ప్రాజెక్ట ఇంచార్జ్ జెతోజు, హరికృష్ణ కుమార్, ప్రజాప్రతినిధులు, ఔత్సాహికులు అధికారులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని డిఎంఅండ్ హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో క్వాలిటి కంట్రోల్ రూమ్ పరిశీలనలో తేలిన కొన్ని సాంకేతిక లోపాలను ఆయన స్వయంగా తెలుసుకోవడం జరిగింది. డిఎంఅండ్ హెచ్ఓతో పాటు డా. ప్రవీణ్ రెడ్డి డాటా ఎంటర్ చేసే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. 11 రోజుల నుండి కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తున్న వివరాలు రికార్డులు పరిశీలించారు. పేషంట్ వివరాలు, తప్పులు లేకుండా వాల్యూస్, రీడింగ్స్ కరెక్టగా క్యాంపులో పేషంట్ల యొక్క ఫొటోలు సరైన విధంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 11 రోజుల నుండి నిర్వహించిన క్యాంపులో 31,463 మందికి పరీక్షలు చేయగా 4429 మందికి రీడింగ్ గ్లాసులు కళ్లజోళ్లు క్యాంపులో ఇవ్వడం జరిగింది. 3312 గ్లాసెస్ కొరకు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆన్‌లైన్‌లో డీఈఓలు ఆర్డర్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాజన్న, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.త

# శీతల పానీయమనుకొని పురుగుల మందు తాగిన విద్యార్థులు

**వెంకటాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



శీతల పానీయమనుకొని పురుగుల మందు త్రాగి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ సంఘటనలో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై ములుగు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెళితే..., వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామం వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఒక విద్యార్థినీ తన వెంట తెచ్చుకున్న బాటిల్‌లోని ద్రవ పదార్థాన్ని శీతల పానీయమనుకొని ఆమెతో పాటు ముగ్గురు విద్యార్థినులు త్రాగారు. విద్యార్థులకు భోజనం పెట్టించిన ప్రధానోపాధ్యాయులు తన కార్యాలయంలో భోజనం చేస్తుండగా నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు అఖిల, అక్షరలు, ఐదవ తరగతి చదువుతున్న ఐశ్వర్యలు ఏడుస్తుండగా ప్రధానోపాధ్యాయులు వారిని ఏం జరిగిందని అడగ్గా శీతల పానీయమనుకొని బాటిల్‌లోని ద్రవ పదార్థాన్ని ముగ్గురం త్రాగామని ఏడుస్తూ తెలిపారు. వెంటనే అప్రమత్తమైన ప్రధానోపాధ్యాయులు వారిని తన ద్విచక్ర వాహనంపై ములుగు ఏరియా ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు ముగ్గురు విద్యార్థినీలకు చికిత్స జరిపిస్తున్నారు. జరిగిన విషయాన్ని హెచ్.ఎం విద్యార్థినీల తల్లిదండ్రులకు, ఎంఈఓకు తెలియపరిచారు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ ఎంఈఓ సామల శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను చూసి, డిఎంఅండ్‌హెచ్ఓతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేనట్లుగా వైద్యులు పేర్కొన్నట్లు ఎంఈఓ తెలిపారు.

# తపాలా పొదుపు పథకాల పరిమితి పెంపు

## బడ్జెట్‌లో కొత్త తపాల కార్యాలయాల ఏర్పాటు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

కేంద్ర బడ్జెట్ 2023లో తపాల శాఖ వినియోగదారులకు ప్రయోజనం చేకూరేలా పలు మార్పులతో పాటు కొత్త పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ భూక్యా విజయ్ పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా తపాల శాఖ విస్తరణకు తగు కేటాయింపులు చేయటం రిగిందని అన్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం గరిష్ట డిపాజిట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న 15 లక్షల నుండి 30 లక్షల వరకు పెంచటం జరిగిందని, ఈ స్కీంలో వడ్డీ రేటు 8 శాతం, నెలవారి ఆదాయ పథకం గరిష్ట డిపాజిట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న 4.5 లక్షల నుండి వ్యక్తిగత ఖాతాలకు 9 లక్షలకు ఉమ్మడి ఖాతాలకు 9 లక్షల నుండి 15 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. ఈ స్కీంలో వడ్డీ రేటు 6.7 మహిళలు మరియు బాలికల కోసం కొత్త పొదుపు పథకం బాలికలు, బాలికల కోసం మహిళా సమ్మాన్ బచత్ పత్ర పొదుపు పథకంను ప్రవేశపెట్టడం జరిగిందని వెల్లడించారు. ఇది మార్చ్ 2025 వరకు అందుబాటులో ఉంటుందని, ఇందులో గరిష్టంగా 2 రెండు సంవత్సరాల కాలపరిమితితో గరిష్టంగా 2 లక్షల వరకు పొదుపు చేసుకోవచ్చు. పాక్షికంగా ఉపసంహరణ అవకాశం ఉండగా ఇందుకు వడ్డీ రేటు 7.5గా ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి ఆయుష్మాన్ భారత్, పీఎం ఎస్‌వైఎం, పిఎంఎల్‌వీఎం మొదలైన వాటికి సమర్ధవంతమైన డెలివరీని ప్రోత్సహించడానికి కామన్ సర్వీస్ సెంటర్‌ల ఏర్పాటు చేయటంతో పాటు ప్రతి మారుమూల గ్రామాల ప్రజలందరికి బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సేవలను అందించటం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాల సేవలు మరింత విస్తృతం చేయటానికి నూతనంగా తపాల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టిందని తెలిపారు. తపాల శాఖలో మెరుగైన, త్వరితగతిన సేవలు అందించటానికి కొత్తగా పార్సిల్ బుకింగ్ సెంటర్‌లు, స్పీడ్ పోస్ట్ హబ్‌లు, రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ నెట్‌వర్క్, ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్‌లు, పోస్టల్ ఈ కామర్స్ బుకింగ్ పెంచటానికి డాక్ నిర్యాత్ కేంద్ర సెంటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ భూక్యా విజయ్ తెలిపారు.

## జిల్లా జడ్జీలను కలిసిన డీఎస్పీలు

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర జడ్జిలను నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర్‌ప్రసాద్, మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావులను కలిశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావాణి, మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజమల్లు పాల్గొన్నారు.



## కంటి వెలుగు సెంటర్‌ను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వర్ధన్నపేల ఎమ్మెల్యే అరూరి రమేశ్ పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువారం మండలంలోని అనంతసాగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో మండల ప్రజలకు అందరికి కంటి పరీక్షలు నిర్వహించాలని అవసరం ఉన్న వారికి అద్దాలు మందులు అందించాలని శిభిరానికి వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచియారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునిత రాజు, జిడ్పిటిసి రేనుకుంట్ల సినీత ప్రసాద్, వైస్ ఎంపిపి బండా రత్నాకర్ రెడ్డి, స్థానికి పర్పంచ్ బండ అనిత జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా తెలంగాణ జనచైతన్య మేస్త్రీ సంఘం

### జిల్లా అధ్యక్షుడు గేదెల నారాయణ

**మామునూర్ ప్రబాతవార్త ఫిభ్రవరి 02:**

కార్మికులు ఏ సమస్య వచ్చినా ముందుండి వారికి పరిష్కారానికి మార్గాలను చూపించడానికి అండగా తెలంగాణ జనచైతన్య మేస్త్రీ సంఘం ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గేదెల నారాయణ అన్నారు. అందులో భాగంగా తెలంగాణ జనచైతన్య మేస్త్రీ సంఘం సభ్యుడు మామిడి పెల్లి సదానందం తల్లి ఇటీవల గుండె పోటుతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి తోడుగా రెండు బియ్యం బ్యాగులు కొంత ఆర్ధికంగా సహాయ సహాకారాలు అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గంగులోతు వెంకన్న, వేల్పుల కళ్యాన్, ఆకునూరి చంద్రమౌళి, పాలకుర్తి సంపత్, శ్రీశైలం, సారంగపాణి, నాగవెల్లి దేవయ్య, భైన వెంకన్న, గంధం రాజు, భూక్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల పాటు నీటి సరఫరా బంద్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ధర్మసాగర్‌వద్ద 2100 ఎం.ఎం. డయా పైప్‌లైన్ పై కొనసాగనున్న బటర్ ఫ్లై వాల్వ్ ఏర్పాటు పనులు నిర్వహించనున్న క్రమంలో 6,7,8 తేదీల్లో 3 రోజులు బల్దియా పరిధిలోగల వడ్డేపల్లి కేయూసి దేశాయ్‌పేట, ఫిల్టర్‌బెడ్ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపి వేయబడుతున్నందున నీటి సరఫరా ఉండదని తెలిపారు. వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతాలలోనీటి సరఫరాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా యధావిధిగా కొనసాగుతుందని, నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా ఈఈ బీఎల్ శ్రీనివాస్ రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీనీ ఆహ్వానించిన అర్చక బృందం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మైసూర్ దత్త పీఠం అవధూత సద్గురువు పరమపూజ్యా శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానం స్వామీజీ వారిని గ్రేటర్ వరంగల్ శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస్ స్వామి గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకుడు వరయోగుల లక్ష్మణస్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు చెమ్మల సాగర్‌తో కలిసి మైసూర్ దత్త పీఠానికి స్వయంగా స్వామి వారిని కలిసి అత్యంత ప్రాచీన ప్రసిద్ధి కలిగి స్వయంభుగా వెలిసిన గోవింద రాజ స్వామి దేవాలయంకు విచ్చేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ వంశపారంపర్య అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, లక్ష్మణ స్వామి, అభ్యర్థనను మన్నించి వెంటనే శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు స్పందింస్తూ రాబోయే రోజుల్లో వరంగల్‌కు విచ్చేసినపుడు తప్పక గోవిందరాజుల స్వామి దర్శనానికి తప్పక వస్తామని వారు తెలపడం జరిగిందన్నారు. అనంతరం శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ పూజారులను స్వామీజీ వారు ఘనంగా సత్కరించి ఫల పుష్పాలు అందించారు .

## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నగర కమీషనర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను గురువారం బల్దియా కమీషనర్ పి. ప్రావీణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ఉప కమీషనర్ అనిస్ ఉర్ రషీద్, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.





## భాదిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**

హసన్‌పర్తి మండలం 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామానికి చెందిన గుడికందుల సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా స్థానికి నాయకులతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్ గురువారం వారి కుటుంబాన్ని పరమార్శించారు. బిఆర్ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో 50కిలోల బియ్యం నిత్య అవసర వస్తువులు అందజేశారు. స్థానిక నాయకులు పూలెంట్ల శ్రీధర్ రెడ్డి, చిర్ర రాజేశ్, కన్నెబోయిన రాజు, సొసైటి డైరెక్టర్లు దామెర శ్యాం, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం సుఖమయం

*చంద్రుగొండ, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:*




ఆర్టీసీ బసునసలో ప్రయాణం సురక్షితం... సుఖమయం అని తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ ప్రయాణం చేయడం సురక్షితం సుఖమయం అని ఆర్టీసీ ఎస్‌టీఐ బీఎస్ రాణి అన్నారు. గురువారం ప్రజా రవాణా చైతన్య రథం ఆర్టీసీ సేవా పథకాలను పాటలు, నాటికల ద్వారా వివరించారు. ఎంపీటీసీ దారా బాబు మాట్లాడుతూ... ఆర్టీసీ కల్పిసునతన్న రాయితీలను పొంది ఆర్టీసీ బలోపేతానికి ప్రయాణీకులు సహకరించాలని కోరారు. ఏఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థులు వారి తల్లిదండ్రులను ప్రయాణించేలా చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఆర్‌పీ సామేల్, జెడ్పీ హైస్కూల్ ఇంచార్జి హెచ్‌ఎండీ నరసింహారావు, కండక్టర్ బత్తుల నాగేశ్వరరావు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:*



చిరాగ్ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివని, ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిరాగ్ ఫౌండేషన్ యూఎస్‌ఏ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ 15 వేలు విలువ కలిగిన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన డైరెక్టర్‌కు సన్మానం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన చంద్రశేఖర్‌ను టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదే విధంగా నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన బలరాం, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎన్‌వీకే శ్రీనివాస్‌లను వారు సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యకమ్రంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కాపు కృష్ణ, చెన్న కేశవరావు, లింగాల జోసెఫ్, బి.రాజేశ్వరరావు, వల్లాల శంకర్‌లు పాల్గొన్నారు.






## భద్రాచల రాముని హుండీ ఆదాయం రూ.2,20,91,906

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలను దేవస్థాన సిబ్బంది కార్యనిర్వహణాధికారి బీ.శివాజీ ఆధ్వర్యంలో గురువారం తెరిచి లెక్కించారు. ఈ సందరర్భంగా కార్యనిర్వహణాధికారి బి.శివాజీ మాట్లాడుతూ .. రామయ్య హుండీ ఆదాయం మొత్తం రూ.2,20,91,906లు వచ్చాయని, వీటిలో యూ.ఎస్.డాలర్స్ 499,బెహ్రైన్ 1థినార్, కనడ 55 డాలర్, సింగపూర్ 85 డాలర్, ఆస్ట్రేలియా 180 డాలర్స్, ఓమాన్ 200 బూసా, కువైట్ 1థినార్, సౌత్ ఆఫ్రికా 30 రాడ్స్, సౌదీ అరేబియా 36 రియాల్స్, యూ.ఏ.ఈ 125 థిరమ్స్లు తదితర దేశాల నాణెలు సమకూరాయని వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని చివరగా 2022వ సంవత్సరం నవంబర్ 10వ తేదీన నిర్వహించామని, 84 రోజులకు గాను రూ.2,20,91,906ల ఆదాయం సమకూరిందని అన్నారు.

## డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో గుడుంబా విక్రయాలు అరికట్టాలి

### -గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి మోహన్‌రావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామపంచా యతీల్లో గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, గుడుంబా విక్రయించకుండా సంబంధిత అధికారులు అరికట్టాలని స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి మోహన్‌రావు అధికారులను డిమాండ్ చేశారు. గుడుంబా విక్రయాల వల్ల గుడుంబా సేవించిన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, కూలీ నాలీ చేసుకుంటూ కష్టపడి సంపాదించిన డబ్బులను గుడుంబా వల్ల నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న చర్యలు తీసుకోవడం లేదని, మితిమీరిపోతున్న గుడుంబా అమ్మకాలను సంబంధిత అదికారులు తక్షణమే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## దీర్ఘకాలిక వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జి.చీన్యా అధ్యక్షతన రాష్ట్రీయ బాల్ స్వస్థయ కార్యక్రమం ఆధ్వర్యంలో డాక్టర్ మానస బృందం కళాశాల విద్యార్థులకు మెడికల్ స్క్రీనింగ్ నిర్వహించారు. విద్యార్థులకు పలురకాల దీర్ఘకాలిక వ్యాధులు గురంచి అవగాహన కల్పించారు. వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సలహాలను వివరించారు. సలహాలు సూచనలు క్రమం తప్పకుండా పాటించినట్లయితే, ఎటువంటి వ్యాధులు బారిన పడకుండా ఉంటారని విద్యార్థులకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సిహెచ్.నాగేశ్వరావు, ఎజిఎంఒ డి.శ్రీనివాస్, ఎన్ఎస్‌కుమార్, సుమన్‌కుమార్, ముకుందం, సాహితి, నరేష్, జరీనాభాను, శివప్రసాద్, డి.శ్రీను, రేష్మ, నాన్ టీచంగ్ స్టాఫ్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పిఓజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులతో స్ఫూర్తిని కోర్స స్వప్న

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం ప్రభాతవార్త:



ఏదైనా సాధించాలనే తపన ఉంటే, కష్టసాధ్యమైన పనిని కూడా సులభంగా నెరవేర్చుకోవచ్చని మనసులో అనుకుని ప్రయత్నిస్తే ఎంతటి కార్యంనైనా సాధించవచ్చు అని నిరూపించిన కొర్స స్వప్న పదిమంది గిరిజన, విద్యార్థులతో స్ఫూర్తి నిపిందని ఐటీడీఏ సమాయ ప్రాజెక్ట్ అధికారి, ఆర్‌సీఓ డేవిడ్‌రాజ్ అన్నారు. గురువారం తన చాంబర్లో పాల్వంచ మండలంలోని రామవరం గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎనిమిదవో తరగతి చదువుతున్న కోర్స స్వప్న, జనవరి 6 నుండి 20 రోజులపాటు డార్జిలింగ్‌లోని హిమాలయ మౌంట్ ఇన్స్టిట్యూట్ తరపున హెచ్ఎంఐ మౌంట్ శిఖరాన్ని 12వేలు ఫీట్లు అధిరోహించి బంగారు పతకం సాధించడం రామవరం ఈఎంఆర్ఎస్ పాఠశాలకు గొప్ప పేరు వచ్చేలా చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుండి 33 మంది విద్యార్థినిలు మౌంట్ శిఖరాన్ని అధిరోహించడానికి వెళ్లగా మన రాష్ట్రానికి ఐదు బంగారు పతకాలు. నాలుగు సిల్వర్ పథకాలు, నాలుగు కంచు పథకాలు రావడం జరిగిందని దానిలో భాగంగా బంగారు పథకం ఈఏంఆర్ఎస్ పాఠశాల రామవరం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామానికి చెందిన కొర్ష స్వప్న యొక్క తల్లిదండ్రుల గోపి, శాంతి చాలా పేద కుటుంబం అయినా స్వప్న యొక్క ధైర్యసాహసాలను మెచ్చి, మౌట్ శిఖరానికి అధిరోహించడానికి పంపించడం జరిగిందని ఈ బాలిక మౌంట్ శిఖరాన్ని అధిరోహించడానికి స్ఫూర్తినిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్, పీఈటీ, ఉపాధ్యాయులు ఆమె వెన్నంటే ఉండి 12వేల ఫీట్లు ఎక్కి బంగారు పథకం సాధించడం వలన పాఠశాలలోని తోటి విద్యార్థినిలను, ఆమెని అభినందించారు. అనంతరం కొర్స స్వప్నకు, పాఠశాల పిఈటీకి శాలువాలతో సన్మానించారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### -చైల్డ్‌ఫండ్ ఇండియన్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో అవగాహన

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం సూపర్‌వైజర్ టి.మధుబాబు, లింక్‌వర్కర్ బి.జరీనా ప్రజలకు తెలిపారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో ఆ స్కీం వారి ఆద్వర్యంలో తూరుబాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామప్రజలకు ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధులపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ సమక్షంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్కీం ప్రతినిధులు మాట్లాడుతూ .. హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎయిడ్స్ అనేది నాలుగు రకాలుగా సోకుతుందని, సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తం మార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్‌లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని వారు తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయనిర్మల, వనజాక్షి, సరళ, వీరాకుమారి, పలువురు తూరుబాక గ్రామ యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పొదెం వీరయ్యను విమర్శించే నైతిక విలువ రేగాకు లేదు

### -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్యపై పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన వ్యాఖ్యలకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్ ఘాటుగా స్పందించారు. డబ్బు, అధికారం కోసం నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసం చేసి ఊసరవెల్లిలా రంగులు మార్చే రేగా కాంతారావు నీతికి, నిజాయితీకి నిదర్శనం అయినటవంటి భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యను విమర్శించే అర్హత గాని, నైతిక విలువ గాని లేవన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో దళిత బంధు ఇప్పించినందుకు మాకు కమిషన్ ఇవ్వాలని బెదిరింపులకు దిగి మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూనిట్‌లు మంజూరైన ట్రాక్టర్‌ను లాక్కొని వెళ్ళిన ఘటన జిల్లా ప్రజలు మొత్తం చూశారని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అక్కడికి వెళ్ళి అలాంటి విషయాలపై స్పందించి పేద దళితులకు న్యాయం చేయాలని అన్నారు. భద్రాచలంకు టూరిస్టుగా వెళ్ళేది రేగా కాంతారావునే అని, భద్రాచలం అభివృద్ధి కోసం ఇస్తానన్న రూ.100 కోట్లు, వరదల సమయంలో ఇస్తానన్న రూ.1000 కోట్లు భద్రాచలం అభివృద్ధి గురించి కేసిఆర్‌ని అడిగే ధైర్యం చాలక భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి తెలంగాణ ప్రభుత్వంలో విఫ్‌గా ఉన్న రేగా భద్రాచలానికి చేసింది ఏమిటో చెప్పాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎలా అడుగుతారు అని, ఇటీవల గోదావరి వదర బాధితులకు పెట్టిన భోజన సదుపాయ బిల్లులు చెల్లించలేదని హోటల్ యాజమాన్యాలు అధికారులను నిలదీస్తుంటే వాళ్ల ఫోన్‌లు కూడా ఎత్తకుండా మొఖం చాటేసే పరిస్థితి అధికారులను మీ ప్రభుత్వం తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.



వరదల సమయంలో గజ ఈతగాళ్ళుగా పనిచేసిన వారికి జీతాలు చెల్లించుకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని, పైగా వరదలు సమయంలో ప్రజలను అన్నివిధాల ఆదుకున్నామని ప్రెస్‌మీలు పెట్టి మరి మంత్రులు చెప్పారని, ముందు చేతనైతే హోట్ యాజమాన్యాలకు ఇవ్వాల్సి న బిల్లులు, గత ఈతగాళ్లకు ఇవ్వాల్సి న జీతాలు చెల్లించాలని ప్రభుత్వానికి చెప్పండి అంటూ విమర్శించారు. అంతేకానీ అనునిత్యం ప్రజల్లోనే ఉంటూ భద్రాచల ప్రాంత ప్రజల సమస్యల కోసం అసెంబ్లీ సాక్షిగా పోరాటం చేస్తున్న భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్యను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని,రాబోయే ఎన్నికల్లో ప్రజలే సరైన బుద్ధి చెపుతారని అన్నారు.

# శతాబ్ది క్రితం వేసిన (నాభిశిల) బొడ్రాయి వెలికితీత

**బైండ్ల పూజారులతో గోదావరిలో నిమజ్జనం**

**మహబూబాబాద్,ప్రభాతవార్త:**
గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని పాతబజారు ప్రాంతంలో పూర్వీకులు గ్రామం సుభిక్షంగా ఉండడం కోసం నాభిశిలను (బొడ్రాయి) గ్రామదేవతను వేదపండితులచే ప్రతిష్టించారు. అయితే అప్పటి నుండి ఇప్పటివరకు ఈ వేడుకలను నిర్వహించకపోవడంతో గత కొన్ని రోజుల క్రితం జిల్లా కేంద్రానికి చెందిన కొంతమంది పురప్రముఖులు అందరితో చర్చించి మళ్లీ నూతనంగా బొడ్రాయి గ్రామ దేవతను నెలకొల్పాలని నిర్ణయం తీసుకొని ఈ నెల 1 నుండి 5వ తేదీ వరకు రోజుకో విధంగా బొడ్రాయి గ్రామ దేవతకు వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం పూర్వీకులు నెలకొల్పిన నాభిశిల బొడ్రాయి గ్రామదేవతను బైండ్ల పూజారులచే వేదమంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలోనే వెలికితీసారు. అనంతరం వెలికితీసిన నాభిశిలను రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని గోదావరి పవిత్ర నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల పూజారులు గంగుల శ్రీనివాస్, సుధీర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. అలాగే నేడు బొడ్రాయి పున:ప్రతిష్టలో భాగంగా ఇంటి ఆడపడుచులచే మధ్యాహ్నం 2 గంటల నుండి 4వ తేదీ మధ్యాహ్నం వరకు భక్తిశ్రద్ధలతో బిందెడు నీళ్లను తీసుకొచ్చి జలాభిషేకం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు యాగశాల వద్ద కుంకుమ పూజ కలదు. కావున ప్రజలందరూ ఈ పూజకు భక్తులందరూ హాజరు కావాలని కోరారు.



# వచ్చేది పది పరీక్షలే

**కాలయాపనతో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం**

**పాఠాలు పక్కన పెట్టి వ్యాపారంపై చర్చలే**

**ఉపాధ్యాయుల వ్యవహారశైలి పట్ల తల్లిదండ్రుల ఆగ్రహం**

**కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలగదిలోనే సెల్‌ఫోన్‌లో ముచ్చట్లు**

**విద్యాశాఖ పర్యవేక్షణ చేయకుంటే విద్యార్థుల భవిష్యత్తు ఆగం**

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**
కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్షల్లో జీతాలు పొందుతూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్నారని చర్చించుకుంటున్నారు. ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సొంత వ్యాపారాలపై బయటి వ్యక్తులతో తమ సెల్‌ఫోన్ల ద్వారా పాఠశాల గదిలోనే ముచ్చట్లు పెడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. మరికొంతమంది ఉపాధ్యాయులు మాత్రం ఉద్యోగ విధి ధర్మాన్ని పాటించకుండా విశ్రాంతి కోసం ఏదో నామమాత్రంగా చేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలకు వస్తున్నామని చర్చించుకున్న సందర్భాలు ఉన్నాయి.

అసలే పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థుల చదువు పట్ల అశ్రద్ధ చూపి సొంత వ్యాపారాలపై ఎక్కువ సమయం కేటాయించడం వలన విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం జూన్ మాసంలో మన ఊరు మన బడి అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తిరిగి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మన ఊర్లోనే మన బడిలోనే ఆంగ్ల విద్య కూడా ఉందని నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి పాఠశాలలో చేర్పించుకుంటారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించకుండా విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయకుండా వారి విధులను విస్మరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కొంతమంది ప్రభుత్వ సెలవుల పేరుతో వెళ్లి విద్యార్థులకు నష్టం జరిగేవిధంగా వ్యవహరిస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే నాకు సెలవులు ఉన్నాయి. వాటిని నేను ఉపయోగించుకుంటున్నాను అంటూ పొంతన లేని సమాధానం చెపుతుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు పదవ తరగతి పరీక్షల సమయం తక్కువగా ఉండడం వలన విద్యార్థుల చదువుల పట్ల పర్యవేక్షణ చేపట్టి పాఠశాలలకు ఎగనామం ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మిర్చి రైతులకు సహకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**



మిర్చి రైతులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వినియోగదారుల సమాచార అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమాచార కేంద్రం నందు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశాలపై విపులంగా చర్చించి మిర్చి పంటకు గిట్టుబాటు ధరను అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా మిర్చి మార్కెట్ యార్డులలో వినియోగదారులకు అవసరమైన వాటర్, కరెంట్ వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, అధికారులు నరసింగరావు, సుధాకర్, షేక్ జాని, తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షుడు ముస్కె వెంకటేశ్ యాదవ్**

**ఎల్కతుర్తి ప్రబాతవార్త ఫిభ్రవరి 02:**
గొర్ల కాపరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ముస్కె వెంకటేశ్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్ల కాపర్ల సంఘంకోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రభుత్వమే భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉచితంగా గొర్లకు మందుల పంపిణీ చేయాలని ఐదు ఎకరాల భూమితో పాటు నీటి తొట్టిలను ఏర్పాటు చేమాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ యాదవ్, పల్లెవేని రాజు యాదవ్, విజయ్ యాదవ్, బిజెపి నాయకులు ఎర్రోల్ల రాజు, కొమురయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పోలీస్ కమీషనర్



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**
అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రిమియర్ లీగ్ పేరుతో హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ సమీపంలోని ఓ మైదానంలో నిర్వహించనున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భౌలింగ్ వేయగా కమీషనర్ బ్యాటింగ్ చేసి సందడి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతను క్రీడారంగంలో ప్రోత్సహించడానికి ఇలాంటి టోర్నమెంటలు ఎంతో ఉపయోగ పడుతాయని ఈ టోర్నమెంటులో వర్ధన్నపేట నియోజకవర్గం కాకుండా ఉమ్మడి జిల్లా నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలిచిన వారకి మొదటి బహమతి ఒక లక్ష, రెండవ బహుమతి యాభైవేలు, సూపర్ 8కు చేరిన ప్రతి టీంకు పదివేల నగదు అందజేయడం జరుగుతుందని అన్నారు. సామాజిక సేవలతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరి అరూరి విశాల్ అభినందనీయుడని అనానరు.

# సిపిఎం మండల కమిటి ఆద్వర్యంలో ధర్నా

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**
మండల కేంద్రంలోని చింత గట్టు క్యాంపు కరెంటు సబ్‌స్టేషన్ మందు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గుమ్మరాజుల రాములు ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఎసిడ లి పేరుతో దోచుకుంటున్న అదనపు కరెంటు బిల్లులను వెంటనే రధ్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎసిడి పేరుతో కరెటు బిల్లులను వసూలు చేయడం అన్యాయమని సామాన్య ప్రజానీకానికి అదనపు భారమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మంద సుచందర్, దేవరకొండ రమేశ్, జూకంటి పద్మ, సమన్, సరేందర్, లత, మౌనిక, అనిఫా, శ్రీనివాస్, రామ బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తజన సందడి





**గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**
మండలంలోని వట్టెవాగు చింతలగట్టు మినీ మేడారం జాతరలో జన సందడి పెరిగింది. మాఘ పౌర్ణమిని సమ్మక్క పున్నమిగా ఉత్సవం జరుపుకోవడం ఆదివాసీలకు, సమ్మక్క భక్తులకు ఆనవాయితి. ఇందులో భాగంగా గత సంవత్సరం ఇదే మాసంలో ప్రధాన జాతర జరగగా ఈ సారి మినీ జాతర నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ జాతరను ఈనెల 1 నుండి ఘనంగా ప్రారంభించారు. రెండవ రోజు గురువారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య పూర్తి అటవీ ప్రాంతంలో జరిగే ఈ జాతరకు తరలివచ్చే భక్తులు వనదేవతల దర్శనం తర్వాత ఇక్కడే వంటలు చేసుకొని తినిపోతుంటారు. భక్తుల అవసరాల నిమిత్తం అన్ని రకాల దుకాణాలు కూడా ఇక్కడ వెలిసాయి. జాతర వచ్చిందంటే నాలుగు రోజుల పాటు దేవతల పూనకాలతో ఊగిపోయే శివసత్తులు కూడా వివిధ ఆదివాసీ గ్రామాల నుండి గురువారం చింతలగట్టుకు తరలివచ్చి తల్లులను దర్శించుకొని తమదైన రీతిలో పూజలు జరిపారు. జాతర ప్రాంగణంలో ఒక సమ్మక్క, సారాలమ్మ తల్లుల గద్దెలే కాకుండా గోవిందరాజులు, పగిడిద్దరాజు, నాగులమ్మ దేవతల గద్దెలు కూడా ఉన్నాయి. భక్తులు ఈ గద్దెలపై ఉన్న శక్తి పీఠాలకు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు, బంగారం (బెల్లం) సమర్పించుకొని కొబ్బరికాయలు కొడతారు. ప్రతి గద్దె వద్ద ఉన్న జాతర పూజారులు భక్తులకు కుంకుమ బొట్లు పెడుతూ దీవెనలిస్తుంటారు. మొత్తానికి గురువారం నాటి రెండవరోజు జాతర భక్తుల కోలాహలం మధ్య ప్రశాంతంగా ముగిసిందని జాతర కమిటి, పూజారుల కమిటిల అధ్యక్షులు పెనక నాగయ్య, దారం సిద్దు తెలిపారు.

# కుండ చికెన్ కుమార్ చిత్రం ప్రారంభం

**చులకనతో చిన్న చిత్రాలను చూడకూడదు..జీవిత రాజశేఖర్**

**తెలంగాణలో కళాకారులకు కొదవలేదు.జడ్పిచైర్మనన సుధీర్ కుమార్**

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**
మండలంలోని కొత్తూరు శివారులో కుండా చికెన్ కుమార్ చలన చిత్రాన్ని గురువారం పంచముఖ ఆంజనేయ దేస్థానం ఆవరణలో ప్రముక సినీ నటులు జీవిత రాజశేఖర్, జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్‌లు ప్రారంభించారు. మండలంలోని కొప్పూరు గ్రామ వాస్తవ్యుడు డా.గద్దకుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ చిన్న చిత్రాలను చులకన భావంతో చూడకూడదని మంచి కథ కథనంతో వచ్చిన చిన్న చిత్రాలు భాక్స్ఆఫీస్ వద్ద పెద్ద హీరోల చిత్రాలను అదిగ మించాయని అన్నారు. తెలంగాణలో కవులు కళావారులకు కోదవ లేదని అందులో వరంగల్ జిల్లా కవులకు కళాకారులకు పుట్టినిల్లు అని మన వరంగల్ ప్రాంతానికి చెందిన గద్ద కుమార్ చలన చిత్ర రంగంలో ఉన్నత శిఖరాలు ఎక్కాలని అశించారు. తెలంగాణ యాస బాషతో నిర్మితం అవుతున్న ఈ చిత్రానికి బీమదేవరపల్లి మండల వాస్తవ్యులు లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, గద్ద కుమార్‌లు నిర్మాతలుగా ఉండడం అభినంద నీయమని అన్నారు. ఈ చిత్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులకు ప్రతభ కలిగిన నటులకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య, సహానిర్మాత మాచినేని శ్రీనివాసరావు, ప్రముఖ గాయని ముల్కనూర్ గ్రామస్థురాలు తేలు విజయ, నటుడు విజయ్ యాదవ్ తదితరులు నాల్గొన్నారు.






# ఆశాలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి



**ములకలపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఆశాలకు ప్రసూతి సెలవులను వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, కీసరి జయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ములకలపల్లిలో మంగపేట పీహెచ్‌సీ వద్ద ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ సాయి కళ్యాణ్‌కు సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో ఆశాలతో సమావేశం ఏర్పాటు చేసి రూ.6వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలుచేయలేదని ఆరోపించారు. ఆశా వర్కర్ల సమస్యలపై రేపు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆశాలు గత 18 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని, ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని, జనవరి 18 నుంచి నిర్వహిస్తున్న కంటివెలుగు పనికి అదనంగా డబ్బులు ఇవ్వాలని, ఆశాలకు పనిభారం తగ్గించాలని, జిల్లా ఆసుపత్రుల్లో ఆశాలకు రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లి సుజాత, కుంజా కుమారి, అన్నవరపు శైలజ, తాటి దుర్గ, కొడిమ ఇందిర, మేరీ, కురం నాగలక్ష్మి, గరికె పావని, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీబీపై అవగాహన సదస్సు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



స్థానిక బూడిదగడ్డలోని తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ గురుకులం డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ బి.రాజేశ్వరి అధ్యక్షతన టీబీపై అవగాహన సదస్సును నిర్వహించారు. హెల్త్ విజిటర్ కృష్ణవేణి పాల్గొని టీబీ వ్యాధి లక్షణాలు, జాగ్రత్తలు, తీసుకునే వైద్య సేవలు గురించి అవగాహన కల్పించారు. జిల్లా సూపర్‌వైజర్ రాఫెల్ మాట్లాడుతూ... టీబీ అనేది అంటువ్యాధి కాదని, దీనిపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, యూపీహెచ్‌సీ సిబ్బంది కమల, అరుణ కుమారి, ఆశావర్కర్ ప్రమీల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 10 వరకు ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీ వరకు ఓపెన్ టెన్తు, ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో ప్రసాద్ సూచించారు. తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆదేశాల మేరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు పదవ తరగతిలో సబ్జెక్టుకు రూ.100 చొప్పున, ఓపెన్ ఇంటర్‌లో సబ్జెక్టుకు రూ.150, ప్రాక్టికల్‌లో సబ్జెక్టుకు రూ.150 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 11నుంచి 16వ తేదీ వరకు సబ్జెక్టుకు రూ.25 చొప్పున అపరాద రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించవచ్చని, 17 నుంచి 22వ తేదీ వరకు సబ్జెక్టుకు రూ.50 చొప్పున అపరాద రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించుకునే అవకాశం ఉందని, అభ్యర్థులు గమనించాలని సూచించారు.

## మైనార్టీ ఉపకార వేతనాలకు ధరఖాస్తు గడువు పొడిగింపు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** మైనార్టీ పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కోసం ధరఖాస్తు గడువును రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ ఈపాస్ పోర్టల్‌లో స్కాలర్‌షిప్ ఫ్రెష్, రెన్యువల్ కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవడానికి గడువు తేదీని పొడిగించారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీనియర్ జర్నలిస్టు రాజు మృతి చెందడం బాధాకరం

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**జూలూరుపాడు, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**




సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ రాజు గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం మండలంలో నిర్వహించిన రాజు సంతాపసభలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే గుండెపోటు రావడం చాలా విచారకరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ నవ్వుతూ ఉండే రాజుకి ఇలా జరగడం బాధాకరమని, రాజు మరణవార్త పత్రిక లోకానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## డీఎస్పీని కలిసిన సేవాలాల్ సేన

**పాల్వంచ, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



పాల్వంచ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్‌ను గురువారం సేవాలాల్‌సేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బానోత్ హుస్సేన్ నాయక్, బాదావత్ శ్రీను నాయక్, ఇస్లావత్ రాందాస్, కమిటీ చైర్మన్ భూక్యా రమేష్ నాయక్, గుగులోత్ భద్రు నాయక్, కుమార్, తారాచంద్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి కి ఎమ్మెల్యే పూజలు

**పాల్వంచ, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ది చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పూజలు చేశారు. ఈ నెల 3,4,5 తేదీల్లో దేవాలయంలో అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరగనున్న నేపద్యంలో నూతనంగా నిర్మించిన దేవాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఆలయ పూజారి బృందావనం నర్సింహామూర్తి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ సీతనగరం గ్రామంలో ఉన్న తెల్లంవారి గుంపు గ్రామానికి చెందిన శ్యామల వెంకటి అనే వ్యక్తికి చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధం అయ్యింది. ఇంట్లో విద్యుత్ షాట్ షార్ట్యూట్ వల్ల ఈ ప్రమాదవ సంభవించినట్లు స్థానికులు భవిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటికి చెందిన పూరింట్లోని వస్తువలన్ని అగ్నిని అవుతి అయ్యాయి. చుట్టు పక్కల ఇళ్లకు చెందిన ప్రజలు మంటలను అదుపు చేసేటందుకు ప్రయత్నించారు. కానీ ఇంట్లో ఉన్న వస్తువాలన్ని అగ్ని ప్రమాదంలో కలి బుడిద అయ్యాయి. స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి పరిస్థితి సమీక్షించారు.

## ప్రతిష్టా విగ్రహాలు, ధ్వజస్తంభంతో ఊరేగింపు

**ములకలపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో శ్రీసీతారాముల ఆలయ పునఃనిర్మాణం పూర్తయిన సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించే విగ్రహాలు, ధ్వజస్తంభం తదితర వాటితో ఆలయకమిటీ నిర్వాహకులు, సిబ్బంది గురువారం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో గ్రామంలో పురవీధుల గుండా మేళతాళాల నడుమ సాగింది. ఈనెల 5న ఆలయంలో శ్రీసీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామచంద్రస్వామి దేవస్థాన శిఖర, ధ్వజస్తంభ జీర్ణోద్ధరణ ప్రతిష్టా మహోత్సవం ఉంటుందని, గురువారం నుంచి 5వ తేదీవరకు ఈ ప్రతిష్టా మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని కమిటీ బాధ్యులు తెలిపారు.

## బెండాలపాడు పాఠశాలలో మాక్ పార్లమెంట్

**చంద్రుగొండ, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



మండలంలోని బెండాలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సాంఘికశాస్త్రంలో పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వంలో పరిపాలన విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గ్రేజిల్డా, సోషల్ టీచర్ నరసింహారావు, కోటేష్, అనురాధ, రాజేష్, విజయ, సక్కుబాయిలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి

**పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలం ఉల్వనూరుపంచాయతీ పెద్ద కలశ గ్రామంలో బాడిస జోగమ్మ (42) అనుమానాస్పద స్థితిలో గురువారం మృతి చెందారు. భర్త సురేష్ కొట్టడం వల్ల మృతి చెందిందా.? లేక మృతికి వేరే కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పాల్వంచ ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలు సోదరుడు ముక్కటి జోగ ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐడీవోసీని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు కిషన్‌రావు

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):
తెలంగాణలో అడవులు ఉండటం కాదు... అడవుల్లోనే తెలంగాణ ఉండాలన్న సీఎం సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెంపకానికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పరిశీలకులు కిషన్‌రావు తెలిపారు. గురువారం ఐడీవోసీలో గార్డెన్, లాన్, మొక్కలతో పాటు పచ్చదనాన్ని ఆయన పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7వ గార్డెన్, అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ 2023 నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ఐడీవోసీ కార్యాలయాల్లో పచ్చదనం పెంపకానికి చేపట్టిన



చర్యలను ప్రవీణ్‌కుమార్, యూసఫ్ ఆలీ అధికారుల బృందం పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఖమ్మం, మహబూబాబాద్, వనపర్తి, మహబూబ్‌నగర్ ఐడీవోసీ కార్యాలయాల్లో పచ్చదనం పెంపకానికి చేపట్టిన చర్యలను పరిశీలించినట్లు చెప్పారు. పాల్వంచ పట్టణ ఎస్సై విధులు నిర్వహిస్తున్న రామారావు ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టడం పట్ల పరిశీలకుల అధికారుల బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, సిబ్బంది కిరణ్‌కుమార్, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## తాగునీరు మానవాళికి ఎంతో అవసరం: కంచర్ల

చుంచుపల్లి, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):



తాగునీరు మానవాళికి ఎంతో అవసరమని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. గురువారం ఉదయం మండలంలోని పెనుబల్లి పంచాయతీలో రెండు మంచినీటి బోర్లు పంపులకు శంకుస్థాపన చేశారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం పాలకవర్గాల బాధ్యత అని, ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే స్థానిక సంస్థల, నాయకుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాదావత్ శాంతి, ఎంపీటీసీ రుక్మిణి, పెనుబల్లి సర్పంచ్ భాస్కర్, కత్తి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పించే సదుపాయాలు దివ్యాంగులు అందరికీ అందేలా కృషి చేయాలి

### - జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ఎస్ఎస్ ప్రసాద్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):
ప్రభుత్వం కల్పించే సదుపాయాలు దివ్యాంగులు అందరికీ అందేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. కొత్తగూడెం రైటర్‌బస్తీలోని భవిత కేంద్రంలో జరిగిన మానసిక దివ్యాంగుల కిట్ల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలైన సదుపాయాలను దివ్యాంగుల కోసం కల్పిస్తుందని, అలాంటి ప్రయోజనాలను ప్రతీ విద్యార్థికి అందేలా చూడాలని జిల్లాలోని సమ్మిళిత విద్యా రీసోర్స్ పర్సన్లు కృషి చేయాలని సూచించారు. దివ్యాంగుల కోసం రీసోర్స్ పర్సన్లుగా పనిచేయడం ఉద్యోగంగా భావించకూడదని, దేవుడు మనకు కల్పించిన గొప్ప సేవగా, సదావకాశంగా భావించాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం అనేక ప్రయోజనాలు చేకూరే విధంగా పథకాలను ప్రవేశపెట్టిందని, అలాంటి సదుపాయాలు ప్రతీ ఒక్కరికీ అందేలా జిల్లా విద్యాశాఖ చేస్తున్న కృషిని అభినందించారు. జిల్లా కో ఆర్డినేటర్ సైదులు, ఎంఈవో జుంకీలాల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధి అమరావతి, సమ్మిళిత విద్యా రీసోర్స్ పర్సన్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెంలో హీరో మనోడే

### - అశ్వాపురం యువకుడికి సినిమాలో ఛాన్స్

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):



నూతనంగా నిర్మించిన రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం సినిమా శుక్రవారం నాడు విడుదల అవుతుంది. ఈ సినిమాలో నటించిన హీరో మన జిల్లాకు చెందిన వాడే కావడం విశేషం. జిల్లాలోని అశ్వాపురం ప్రాంతానికి చెందిన వంశీ ఊట్కూరి జేఎన్‌టీయూ కాలేజీలో చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. నటనపై తనకున్న ఆసక్తితో సినిమాల్లో రాణించాలన్న కలతో హైదరాబాద్‌లోని ప్రముఖ థియేటర్ గ్రూప్స్‌లో ఫుల్‌టైం యాక్టర్‌గా నటన వైపు తన తొలి అడుగులు వేశాడు. ఓ వైపు సినిమాలకు ఆడిషన్స్ ఇస్తూనతనే మరో వైపు నాటకాల్లో రాణిస్తుండగా రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం సినిమా అవకాశం వచ్చింది. ఈ సినిమా కథాంశం మొత్తం 2009లో జరిగిన ఓ జాబ్ సొనకం చుట్టూ నడుస్తుంది. ఓ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నివసించే నిరుద్యోగ యువకులకు వచ్చే ఓ అవకాశం వల్ల వారు ఎలాంటి చిక్కుల్లో పడతారు... ఆ పరిస్థితుల్లోంచి ఎలా బయటపడతారా లేదా అనే ఆసక్తికర సన్నివేశాలతో సినిమా అన్ని రకాల ఎమోషన్స్‌తో ఎంతో బ్యాలెన్స్ చేస్తూ తీశారు.

## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చుంచుపల్లి, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):



మండల పరిధిలోని రామాంజనేయకాలనీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. రామాజనేయ కాలనీలో సర్వే నంబర్ 131/3ఆ/1/1లో ఒక ఎకరం 11 కుంటలు, సర్వే నంబర్ 137/3ఆ/2లో ఎకరం 35 కుంటలు భూమి ఉండగా పక్కనే ప్రభుత్వ భూమిని, చెరువును సైతం ఆక్రమించుకొని రియల్టర్లు వెంచర్లు వేశారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, రావుల శివ, వంగా రవిశంకర్, ఆకుతోట పవన్‌కల్యాణ్, తుమ్మ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ ఐఈఆర్‌పీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):
జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం రైటర్‌బస్తీలో ఉన్న భవిత సెంటర్‌లో పీఆర్‌టీయూ టీఎస్ ఐఈఆర్‌పీ యూనియన్ రాష్ట్ర క్యాలెండర్‌ను డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, చర్ల, కొత్తగూడెం ఎంఈవోలు పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీపీ, కార్యదర్శి రవి, ఐఈఆర్‌పీ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుమన్, సిద్ధు, సంతోష్, పద్మావతి, శ్రీరాం, ప్రసన్న, అరుణ, శ్రవణ్‌లు పాల్గొన్నారు.



## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో డైరెక్టర్‌కు సన్మానం

కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - (ప్రభాతవార్త):



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సింగరేణి డైరెక్టర్ (పా)గా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ బలరాంను గురువారం ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, పీఆర్‌వో శివ, సామంతుల శంకర్‌లు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించిన ఏవో

ములకలపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :
మండల పరిధిలోని కొత్తూరు, వీకే.రామవరం గ్రామాల్లో రైతులు సాగుచేసిన మొక్కజొన్న, వరి పంటలను మండల వ్యవసాయాధికారిణి కరుణామయి గురువారం పరిశీలించారు. మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు నివారణకు జొన్నను చేను చుట్టూ ఎరపంటగా వేసుకోవాలని, ట్రైకో కార్డు ఎకరాకు 4 చొప్పున రెండు విడతలుగా 13 రోజులు, 22 రోజుల పైరు దశల్లో విడుదల చేయాలని సూచించారు. కత్తెర పురుగు నివారణకు వేపనూనె ముందుగా పిచికారీ చేసుకోవాలని, స్పైనోసాడ్, ఫ్లూబెండమైడ్ మందులను పిచికారీ చేసుకోవాలని, నకిలీ ఉల్లికోడు నివారణకు నాటిన 10 నుంచి 15 రోజులకు ఎరరాకు కార్బోఫ్యూరాన్ 10 కిలోలు లేక ఫోరేట్ 5కిలోలు వాడాలన్నారు. ఏఈవోలు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# రైతులకు 24 గంటల కరెంటు అందించాలి

### -సబ్‌స్టేషన్ ఎదుట ఏఐకేఎస్ ధర్నా

ములకలపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :
మండలవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం(ఏఐకేఎస్) మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊకంటి మాట్లాడుతూ ప్రస్తుతం పరినాట్లు ముమ్మరంగా ఉన్నాయని, ఈ సమయంలో



కరెంటు ఎప్పుడు వస్తుందో...ఎప్పుడు పోతుందో తెలియక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం 24 గంటల కరెంటు అని చెప్పి ఎక్కడా 6 గంటలకు మించి త్రీఫేజ్ కరెంటు రావడంలేదని, ట్రాన్స్‌ఫార్మర్లకు ఏబీ స్విచ్ బిగించాలని, దీనివల్ల రైతులకు ఇబ్బంది ఉండదన్నారు. ఈ ధర్నాలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన కరెంటు పగటిపూట ఇవ్వాలని, ప్రజలపై అదనంగా మోపిన ఏసీడీ చార్జీలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులు, ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రం ట్రాన్స్‌కో ఏఈకి అందజేశారు. గొగ్గల ఆదినారాయణ, గోపగాని లక్ష్మీనరసయ్య, ఊకంటి కిషోర్, కూరం సందీప్, పువ్వాల లలితారావు, గడ్డం వెంకటేశ్వర్లు, వినోద్, శ్రీరాములు, నాగులు పాల్గొన్నారు.

# మావోయిస్టు మిలీషియా సభ్యులు, గ్రామకమిటీ అధ్యక్షుడు అరెస్టు

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**

చర్ల, ప్రభాతవార్త :

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా సభ్యుడిని, గ్రామకమిటీ అధ్యక్షుడిని పోలీసులు అరెస్టు చేశారు ఈ ఘటనకు సంబంధించి ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని కొండవాయి గ్రామ కమిటీ ప్రాంతంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ 141 బీ కంపెనీ సిబ్బంది సంయుక్తంగా కూంబింగ్ చేపట్టడంతో ఆ ప్రాంతంలో అనుమానాస్పదంగా కొందరు వ్యక్తులు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా కలుము సత్యం, ఛత్తీస్‌ఘడ్‌లోని కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని దోకుపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిసింది. ఈయనతో పాటు కలుము జోగా, మడివి మంగా, మడకం మహిత, కిడి జోగా, వండో వంగా, కల్ము భీమా అను ఏడుగురు వ్యక్తులు గత మూడు సంవత్సరాలుగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన విప్లవ ప్రజాసంఘం (ఆర్‌పీసీ) మిలీషియా సభ్యులుగా పనిచేస్తూ తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల ప్రకారం చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నిర్వహిస్తున్నారనే విచారణ తేలిందన్నారు. అలాగే దాదాపు రెండు నెలల క్రితం మావోయిస్టు ఆదేశాల ప్రకారం పోలీసులను చంపాలనే ఉద్దేశ్యంతో ఇద్దరు దళసభ్యులతో కలిసి కొండవాయి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ప్రెషర్‌మైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు ఏర్పాటు చేసిన ప్రెషర్ మైన్‌ను ఇటీవల పోలీసులు వారు గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల నమ్మకాన్ని, ఆదరణను కోల్పోయిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసీలను నయానో భయానో లొంగదీసుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారని విమర్శించారు. ఆదివాసీ ప్రజలను ఆదివాసీలచే బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. వారికి సహకరించిన ఆదివాసీలను ఇన్‌ఫార్మర్ నెపంతో అతికిరాతకంగా హత్య చేస్తున్నారని, ఇటువంటి పద్దతి మావోయిస్టులకు తగదని అన్నారు. మావోయిస్టులకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం మావోయిస్టుల సిద్ధాంతాలపై ప్రజల్లో ఆదరణ తగ్గిపోయిందని, జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులు, మావోయిస్టు సానుభూతి పరులు నేరుగా పోలీసుల వద్దకు వచ్చి లొంగిపోతే వారికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో చర్ల సీ.ఐ బి.అశోక్, భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి, సిఆర్‌పిఎఫ్ 141 బిఎన్21/సీ కమాండెంట్ లథిష్‌కుమార్‌సాహూ, కమల్‌వీర్‌యాదవ్‌లు పాల్గొన్నారు.




# గ్రహణం వీడని నెల్లిపాక సొసైటీ



అశ్వాపురం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోవున్న 21ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలలో ఒకప్పుడు లాభాలలో ద్వితీయస్థానంలో వున్న నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘానికి గత కొంతకాలంగా పట్టిన గ్రహణం వీడడంలేదు. ఆదాయ వనరులు పుష్కలంగావున్న సంఘంలో ప్రతిసంవత్సరం ఫెర్టిలైజర్స్ విక్రయాల ద్వారా 5లక్షలు,విత్తనాల విక్రయాల ద్వారా 1లక్ష,ధాన్యం కొనుగోళ్ళద్వారా 30లక్షల రూపాయలకు తగ్గకుండా ఆదాయం వస్తున్నప్పటికీ, సంఘంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం,పాలకవర్గ సమావేశాలు సకాలంలో నిర్వహించకపోవడం,యోగ్యులైన డైరెక్టర్లు లేకపోవడం,దోచుకున్నోళ్ళకు దోచుకున్నంతగా తయారవడంతో లాభాల్లో వుండాల్సిన సంఘాన్ని నష్టాల్లోకి నెడుతున్నారు. సంఘసభ్యులు అప్పులు,వడ్డీలు చెల్లించినా అవి సంఘం ఖాతాలో జమ అవుతాయో లేవోననే సందిగ్ధంలో వున్నారు. 2021-22సంవత్సరం సంఘం ఆడిట్ నిర్వహించిన అధికారి సంఘంలో 20,06,252రూపాయల నిధులు దుర్వినియోగం అయినట్లు డీసీఓకు నివేదిక అందజేశారు. అందులో 31మార్చి22 నాటికి క్యాష్ బ్యాలెన్స్ 15,04,181తక్కువగా వున్నట్లు,ట్రాన్స్ పోర్ట్‌కు 1,50,000రూపాయలు ఎక్కువగా చెల్లించినట్లు,టార్పాలిన్‌లు విక్రయించినప్పటికీ క్యాష్‌బుక్‌లో జమచేయనివి 1,37,150రూపాయలు,గన్నీబ్యాగుల కొరతగా 1,74,669రూపాయలు,ఓవర్ లేకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు చెల్లించిన వడ్డీలు 27,054రూపాయలు, ఓవర్ లేకుండా ఇతరచెల్లింపులు చేసినవి 13,198రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఆడిట్ అధికారి నిగ్గుతేల్చారు. సంఘంలో గతంలో జరిగిన నిధుల దుర్వినియోగంలో ఇప్పటికే ఇద్దరి సీఈఓలు సస్పెన్షన్‌కు గురికాగా,తాజాగా మూడో సీఈఓను సస్పెండ్ చేయాలని డిసెంబర్31,2022న డీసీఓ ఆదేశించడం గమనార్హం.

**సందిగ్ధంలో పాలకవర్గం :** సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై చర్చించి సీఈఓపై చర్య తీసుకునేందుకు జనవరి 12న మొదటిసారి,17న రెండవసారి పాలకవర్గం సమావేశం ఏర్పాటుచేయగా,సభ్యులు కోరం పూర్తికాక పోవడంతో ముచ్చటగా మూడోసారి 25న జరిగిన సమావేశానికి 12మంది డైరెక్టర్లలో 9మంది హాజరై, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, సంఘసభ్యులకు సంఘంపై భరోసా కల్పించేందుకు,సంఘానికి జరిగిన నష్టంలో సగభాగం చైర్మన్ 5లక్షలు,సీఈఓ 5లక్షల రూపాయలు ఫిబ్రవరి 10న నిర్వహించే 4వ పాలకవర్గం సమావేశంనాటికి డిపాజిట్ చేయాల్సిందేనని,మీరు విచారణ అధికారికి సమర్పించే బిల్లులు ఆమోదయోగ్యమని రుజువు అయినట్లయితే మీరు చెల్లించిన డిపాజిట్ వాపసు తీసుకోవచ్చని సంఘసభ్యులు తీర్మానం వ్రాస్తుండగానే,గతంలో పనిచేసిన సంఘసిబ్బంది నుండి వసూలుచేయని రికవరీ తమకెలా వర్తిస్తుందని చైర్మన్ సమావేశం నుండి నిష్క్రమించాడని డైరెక్టర్లు తెలిపారు. బైలాస్ ప్రకారం ఉన్నతాధికారులు చైర్మన్,సీఈఓ నుండి రికవరీ చేసి సంఘ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగేందుకు కృషి చేయాలని డైరెక్టర్లు, సభ్యులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సంఘంపై దృష్టి సారించి సంఘానికి జరిగిన నష్టాన్ని బాధ్యులనుండి రికవరీచేసి,సంఘానికి పూర్వవైభవం వచ్చేలా కృషి చేయాలని 1350మంది సంఘసభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ అంతరాయంతో నిలిచిన రైళ్లు

**-ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు**

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2

డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్‌లో గురువారం మధ్యాహ్నం సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో గూడ్స్ రైలు నిలిచిపోగా వాహనదారులు ప్రయాణీకులు ఇబ్బందులకు గురయ్యారు. మధ్యాహ్నం 2.30గంటల సమయంలో డోర్నకల్ విద్యుత్ లైన్ వద్ద ట్రిప్ కావడంతో విద్యుత్ సరఫరాల నిలిచిపోయింది. దీంతో ప్రధానగ్రామాలకు వెళ్లే రెండు రైల్వే గేట్ల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కారేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో గల రెండు గేట్లు మూసివేయడంతో గూడ్స్ రైళ్లు ఆగటంతో వాహనాలు నిలిచిపోయాయి. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజలు రైల్వే గేటుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలలుగా భారీగా బొగ్గు రవాణా జరుగుతుం డటంతో తరుచుగా రైల్వే గేటు వేయడం ఈ ప్రాంత ప్రజలకు ప్రధాన సమస్యగా మారింది. రైల్వే అధికారులకు పలుమార్లు విజ్ఞాపన పత్రాలు అందజేసినా ఎవరూ పటి ంచు కోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా రైల్వే అధికారులు రెండు గేట్లు వద్ద ఫ్లైఓవర్లు లేదా లో బ్రిడ్జిలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలి

**- ప్రభుత్వవిప్ రేగాకు ఇప్పూ ఆధ్వర్యంలో వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అసెంబ్లీ సమావేశాల్లో కాంట్రాక్టు కార్మికుల జీవో నెంబర్ 22 గెజిట్ కోసం చర్చించాలని కోరుతూ గురువారం ఇఫ్టూ ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, గురుమూర్తి, రవికుమార్, శంకర్‌నాయక్, టైసన్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, శివరామకృష్ణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం 1,06,584 క్వింటాళ్ళ కొనుగోలు

**- 9కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు**

**- మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:



మండలంలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి 1,06,584క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలుచేసి తద్వారా 85శాతం మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. మిగతా రైతులకు కూడా రెండు, మూడు రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బు జమ అవుతాయన్నారు. మండలంలో 1366మంది రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి పి.జ్ఞానదాస్, సిబ్బంది తాజుద్దీన్, రాఘవులు, శివ, సతీష్ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:

మణుగూరు పట్టణంలోని శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాల వాల్‌పోస్టర్‌ను, కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఈవో సుదర్శన్, శ్రీవిద్య విద్యాసంస్థల డైరెక్టర్ బద్దం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, గణేష్, ఆలయకమిటీ సభ్యులు మల్లీడి భాస్కరరావు, ఈరెల్లి అచ్చయ్య, ఇన్స్‌పెక్టర్ బేలాసింగ్, అర్చకులు అద్వైత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మారాయిగూడెం జాతరలో గద్దెపైకి సమ్మక్క దేవత

**-జాతరలో సమ్మక్క సారలమ్మలకు పూజలు**

**-భారీగా తరలి వచ్చిన భక్తజనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన మారాయిగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీసమ్మక్క సారలమ్మ చిన్న జాతర మూడవ రోజు బుధవారం సమ్మక్క దేవతను గుట్ట నుండి గద్దెకు తీసుకువచ్చారు. సమ్మక్క సారలమ్మ ఇద్దరూ గద్దెలపై ఉండడంతో జాతరకు వచ్చిన భక్తులు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం జాతర





కమిటీ ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, కొమ్ము నృత్యాలతో సమ్మక్క గుట్ట వద్ద నుండి గద్దెకు తోడ్కొని వచ్చారు. గద్దెలపై ఉన్న అమ్మవార్లకు భక్తులు పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మారాయిగూడెం చుట్టుపక్కల భక్తులే కాకుండా సమీప ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి మారాయిగూడెం గ్రామం తరలివచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. గురువారం నిండు పండుగ చిన్న జాతర చివరి రోజున అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు.

**-అమ్మవార్లను దర్శించుకున్న బిఆర్ఎస్ మండల కమిటీ**

దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, పలువురు నాయకులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. గిరిజనుల ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మలకు మొక్కుబడులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో దేవత బాలలు సోడి శాంతమ్మ, అచ్చెమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి కామేశ్వరరావు, అవక వీర్రాజు, రామచంద్రునిపేట సర్పంచ్ కల్లూరి అశ్విని, దామెర్ల శ్రీనివాసరావు, కొమ్ము రంజిత్‌కుమార్, పిలక నాగేందర్‌రెడ్డి, సాగి వర్మరాజు, మడకం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో వ్యక్తిగత వివరాల సేకరణ

**-నిలదీసిన దుమ్ముగూడెం గ్రామస్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఓ ప్రైవేటు సంస్థ సర్వే పేరుతో ఇంటింటికి తిరుగుతూ వ్యక్తిగత వివరాలతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభిప్రాయాలు, ఫోన్ నెంబర్లను సేకరిస్తూ తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం గ్రామస్తులు నిలదీశారు. వ్యక్తిగత వివరాలు మీకెందుకని, ఫోన్ నెంబర్లు ఎందుకని నిలదీయడంతో సర్వే చేస్తున్న ఇద్దరు వ్యక్తులు మార్క్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా వచ్చామని, సంస్థ యాజమాన్యం సర్వే చేయమని మమ్మల్ని పంపినట్లు, ప్రజాభిప్రాయాలు సేకరించడానికి వచ్చామని గ్రామస్తులకు తెలపగా మీ వద్ద ఎటువంటి అనుమతులు ఉన్నాయని సర్వే చేస్తున్న వ్యక్తులను నిలదీయగా వారి వద్ద నుండి ఎటువంటి అనుమతి పత్రాలు చూపించలేదు. దీంతో స్థానిక సీ.ఐ దోమల రమేష్‌కు సమాచారం అందించారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి సర్వే చేస్తున్న వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. వ్యక్తి గత ఫోన్ నెంబర్లు ఎందుకని, ఎవరిని ఇబ్బందికర ప్రశ్నలు అడగవద్దని హెచ్చరిస్తూ సర్వే చేస్తున్న వారి వివరాలను పోలీసులు తీసుకున్నారు. ఇదిలా దుమ్ముగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఫోన్ నెంబర్లు, ఓటర్ పేరు, కులం, మతం వివరాలు, సామాజిక వివరాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పరిస్థితులు, ఇతర ప్రశ్నలను సర్వేనిర్వహించడానికి వచ్చిన వ్యక్తులు అడుగుతున్నట్లు గ్రామస్తులు దుమ్ముగూడెం పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళారు.

## ఎదురుగుట్టలో పోటెత్తిన భక్తజనం

**-గద్దెపై కొలువుతీరిన సారలమ్మ**

**-పూనకాలతో ఊగిపోయిన దేవరబాలలు**

**-గిరిజన పూజారులచే విశేష పూజలందుకున్న సమ్మక్క సారలమ్మ దేవతలు**

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలో ఎదిరగుట్టల్లోని అబ్బురాతిబండల వద్ద వెలసిన శ్రీసమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా రెండవ రోజు సారలమ్మ తల్లి గద్దెపై కొలువుదీరారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎదురుగుట్టలు భక్తజనంతో మారుమ్రోగింది. జాతరలో భాగంగా మొదటి రోజు సమీప గుట్టల నుండి సమ్మక్క తల్లిని వన దేవత రూపంలో భక్తజన సందోహం నడుమ భారీ ఊరేగింపుగా బయలుదేరి గిరిజన పూజారుల మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారిని గద్దెపై కొలువుదీరారు. జాతరలో భాగంగా రెండవ రోజైన సారలమ్మ తల్లిని గద్దెపైకి తీసుకువచ్చేందుకు గురువారం తెల్లవారుజామునే ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పెద్ద గుట్టకు చేరుకుని వనం రూపంలో ఉన్న అమ్మవారిని గద్దెపై కొలువు దీరేందుకు ఊరేగింపుగా తోడ్కొని వచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని చూసేందుకు భక్తులు పోటీ పడ్డారు. వన రూపంలో అమ్మవారిని తాకేందుకు జనాలు అధిక సంఖ్యలో పోటీపడడంతో పోలీసు సిబ్బంది దగ్గరుండి వారిని వారించారు. అశేష జన సందోహం నడుమ సారలమ్మ తల్లిని గద్దెపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లకు వివిధ రూపాల్లో తమ మొక్కులు చెల్లించుకున్నారు. సుబ్బంపేట పంచాయతీ ఆధ్వర్యంలో మరియు ఆలయ కమిటీ నేతృత్వంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. చర్ల సీ.ఐ అశోక్ నేతృత్వంలో ఎస్సై వెంకటప్పయ్య, స్పెషల్ పార్టీ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తు నిర్వహించారు. జాతర ఘట్టంలో నేడు అమ్మవార్లను తిరిగి వనంకు పంపే కార్యక్రమం జరుగుతుంది.



# వాల్‌బాల్ కిట్లను పంపిణీ చేసిన జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో బూర్గంపహాడ్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలలోని వాలీబాల్ క్రీడాకారులకు 50 వాలీబాల్ కిట్లను జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్‌లు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు గెలుపోటముల విలువలు తెలిసి మానసిక స్థైర్యం అలవడుతుందని, గొప్ప గొప్ప విజయాలు సాధిస్తూ మన ప్రాంత ప్రతిష్టను మరింత పెంచాలనే ఎమ్మెల్యే రేగా సందేశాన్ని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, వేపలగడ్డ సర్పంచ్ కుంజా చిన్నబ్బాయి, కృష్ణసాగర్, సర్పంచ్ కొడెం వెంకటేశ్వర్లు, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను, యువజన విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, కార్మిక విభాగం మండల అధ్యక్షులు మర్రి సాంబారెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షులు సోహెల్ పాషా, సారపాక టౌన్ యువజన అధ్యక్షులు సోమ లక్ష్మీచైతన్యరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కుందూరు పెద్దిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు మొండెద్దుల వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోడియం నరేందర్, భూపెల్లి నరసింహారావు, చుక్కపల్లి బాలాజీ, తిరుపతి ఏసోబు, బిట్ర సాయిబాబా, కుర్సం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయండి

**-అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ)**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

అంగన్‌వాడీ టీచర్స్ ఆయాల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 6న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ ) నాయకులు పాయం రత్నకుమారి, సాధనపల్లి చిన్నారి, పూనెం నర్సమ్మలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉన్న ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో సలోమికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఎంతో కాలంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అంగన్‌వాడీ టీచర్స్‌లు, మినీ టీచర్లను హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేతనం చెల్లించాలని, ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఐసీడీఎస్‌లో ఖాళీ పోస్టులను అర్హులైన అంగన్‌వాడీ టీచర్ల ద్వారానే భర్తీ చేయాలని, ప్రతీ సంవత్సరం సూపర్‌వైజర్ల పరీక్షలు నిర్వహించాలని, టీఏడీఏ బకాయిలు చెల్లించాలని, అద్దె ఇంట్లో ఉన్న సెంటర్లకు వేతనాలతో పాటు అద్దెలు చెల్లించాలని, ఆరోగ్యలక్ష్మీ, గ్యాస్ బిల్లులు ప్రతి నెల చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనేక సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 6న జరిగే ఛలో హైద్రాబాద్ ధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చల్లాయి, పావ, ఎస్.వేధాభాయి, ఎస్.హేమలత, టి.లక్ష్మి, బి.వెంకటర్నతం, ఎస్.లక్ష్మీదేవీ, గొంది లలిత, సావిత్రి, శ్రీదేవీ, నాగమణి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిరోజు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

## - వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్




*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*
ప్రతిరోజు 2.30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా తప్పనిసరిగా చేయాలని, వచ్చే ఏడాది నైనీ, వీకే ఓసీ గనుల నుంచి 8మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయనున్నట్లు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ అన్నారు. ఆయన గురువారం సింగరేణి భవన్ హైదరాబాద్ నుంచి అన్నిఏరియాల జనరల్ మేనేజర్లతో పాటు మణుగూరు ఏరియా జీఎంతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరం అత్యంత కీలకమైందని, చివరి మూడు నెలల కాలంలో గరిష్ఠ స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా జరుగుతుండడం సంతోషకరమన్నారు. ప్రత్యేకంగా బొగ్గు ఉత్పత్తి, రవాణాపైనే ఏరియా మేనేజర్లు దృష్టి సారించాలన్నారు. కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉండడంపై ఆయన అభినందనలు తెలిపారు. మణుగూరు, ఇల్లందు ఏరియాలు మంచి వృద్ధిని కనబరుస్తున్నాయన్నారు. ఈ వీడియోకాన్ఫిరెన్స్‌లో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎంలు వెంకట్రావు, వెంగళరావు, రమేష్, బాబుల్‌రాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సమ్మక్క జాతర

## భక్తులకు దర్శనమిస్తున్న వన దేవతలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలో వన జాతర ఘనంగా ప్రారంభమైంది.రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే జాతరలో సమ్మక్క,సారలమ్మలు గద్దెలపై కొలువుదీరారు.వన దేవతలు ఇప్పుడు భక్తులకు దర్శనమిసస్తున్నారు.భక్తులు కొంగు బంగారమైన సమ్మక్క,సారలమ్మలను కన్నులారా వీక్షిస్తున్న భక్తజనం తన్వయత్వంతో పులకరించి పోతున్నారు.వన దేవతలు కొలవుదీరడంతో చిరుమళ్ల గ్రామం భక్తజనసంద్రంతో నిండిపోయింది,వేలాదిమంది,భక్తుల జయజయ ధ్వానాలతో చిరుమళ్ల మారుమ్రోగుతోంది.భక్తులు అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రభుత్వవిప్‌ను కలిసిన డీఎస్పీ వెంకటేష్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల పాల్వంచ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కుష్టువ్యాధిపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం లంకమల్లారంలో కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం మహాత్మా జ్యోతీభాపూలే బీసీ గురుకులం నందు హెల్త్‌క్యాంప్ ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, అరుణ్‌బాబు, రాంప్రసాద్, సుమ, విజయ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వవిప్ రేగాను కలిసిన ఏరియా జీఎం రాంచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ కలిశారు. ఇటీవల మణుగూరు ఏరియా జీఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం రాంచందర్ మర్యాదపూర్వకంగా ప్రభుత్వవిప్ రేగాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ పాల్గొన్నారు.

# బాధితురాలిని పరామర్శించిన పొంగులేటి

*అశ్వాపురం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త.*
మొండికుంటలో ఇటీవల తన మూడున్నర తులాల బంగారం గొలుసు(చైన్ స్నాచింగ్)దొంగతనానికి గురైన తునికేసి లక్ష్మమ్మను గురువారం సాయంత్రం ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు.దొంగతనం జరిగిన విధానం అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,ముత్తినేని వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఆరుతడి పంటలను సాగు చేయాలి

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి అభిమన్యుడు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి కొర్స అభిమన్యుడు పంట నమోదు వెరిఫికేషన్‌లో కార్యక్రమంలో భాగంగా కరకగూడెం మండలంలోని బుర్ధారం గ్రామంలో రైతులు పడింస్తున్న పటంలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న మానవుల జీవనశైలీ ఆహారపు అలవాట్ల అవసరాల దృష్ట్యా రైతులు చిరు ధాన్యాలు,పప్పుదినుసులు,నూనె గింజలు,కూరగాయలు,పామాయిల్ వంటి తధితర పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం వ్యవసాయ అధికారి సాయినారయణ.మండల వ్యవసాయ అధికారి ఎన్ఎమ్‌సి ఛటర్జీ,విస్తరణ అధికారులు ప్రశాంత్,అనిల్‌కుమార్,రైతులు పాల్గొన్నారు.

# ఎఎస్పీని మర్యాద పూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త.*
భద్రాచలం ఎఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పరితోష్ పంకజ్‌ను గురువారం శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసి,పుష్పగుచ్ఛం అందజేసి,మెమెంటోను బహూకరించారు.ఎఎస్పీని కలసినవారిలో దోసపాటితో పాటు,బారజల కర్మాగార అధికారి జీ ఎస్ రావు వున్నారు.

# యువతకు వాలీబాల్ కిట్లు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

*అశ్వాపురం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త.*
రేగా విష్ణు మెమోరియల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మల్లెలమడుగు, మొండికుంట, నెల్లిపాక, రామచంద్రా పురం, గరిఒడ్డు, సత్యనారాయణపురం, గొల్లగూడెం, సర్వాయిపాడు బంజర గ్రామాల యువతకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వాలీబాల్ కిట్లను అందజేశారు.ఈ కార ్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మల్లెలమడుగు,నెల్లిపాక సర్పంచులు కోడి క్రిష్ణవేణి,గొర్రెముచ్చు



వెంకటరమణ,నెల్లిపాక ఎంపీటీసీ గాదె జయ, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ కాసరబాద సందీప్, నాయకులు గాదె వెంకటేశ్వర్లు,తూము చిన వీరరాఘ వులు, జావెద్ పాషా,మంగళగిరి రామకృష్ణ,మందా హుస్సేన్,కుంజా శ్రీను,జూపెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిలోపాలను నివారించేందుకే కంటి వెలుగు

-వైద్యశిబిరాలను

సద్వినియోగం చేసుకోండి



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2

దృష్టిలోపాలను సరిదిద్దుకునేందుకే ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమం ద్వారా వైద్యసేవలు సమకూరుస్తుందని జడ్పీటీసి వాంకుడోతు జగన్, ఎంపిటిసి భాగం రూపా నాగేశ్వరరావు, సర్పంచ్ పిల్లలమర్రి స్వర్ణ వీరన్నలు అన్నారు. సింగరేణి మండలం మంగలితండా పంచాయతీలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణే లక్ష్యంగా కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దృష్టి లోపాలతో ప్రజలు ఇబ్బంది పడుతూ ఆసుపత్రులకు వెళ్లి వేల రూపాయలు వ్యయం చేస్తున్నారని గమనించిన సిఎం కెసిఆర్ ప్రభుత్వమే కంటి చూపు పరీక్షలు చేయించాలని నిర్ణయించారన్నారు. ఫిబ్రవరి 6వరకు మంగలితండాలో కంటి వెలు గు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపిటిసి కంటి వైద్య పరీక్షలు చేయించుకుని కళ్లజోడును తీసుకున్నారు. తరువాత ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావులు కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి తేజ్ల శ్రేష్ఠ, హెల్త్ సూపర్వైజర్ బి పద్మ, పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్‌కిషోర్, ఎఎన్ఎంలు జర్పుల పుష్ప, చందన, ఆశాలు లక్ష్మీ, కుమారి, పద్మ, ధారావత్ రాంబాబు పాల్గొన్నారు.



## ఇల్లెందు వార్త




## ఏజెన్సీ గిరిజనులకే పదోన్నతులు ఇవ్వాలి

టేకులపల్లి,ప్రభాతవార్త:



ఏజెన్సీ ఆదివాసి గిరిజన ఉపాధ్యాయులకే పదోన్నతులు ఇవ్వాలని ఏటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో గిరిజన ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆనంతరం ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఆనందరావు, కుంజ రవి, మాడే బుచ్చయ్య, రామారావు, రాంబాబు,వసంతరావు, చీమల నరసింహరావు, మల్లేష్, సూర్ణపాక స్వరూప, అరుణ, వెంకటరమణ, , రాములమ్మ, హరిత, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పీవోడబ్ల్యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

టేకులపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 7,8వ తేదిలలో మహబుబాబాద్‌లో జరుగు పీవోడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు పిలుపు నిచ్చారు.ఆనంతరం మండల కేంద్రంతో పాటు బద్దుతండా పంచాయతీలలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి చిట్టమ్మ,లాలమ్మ, లక్ష్మి,అఖిల, కౌసల్య,రాజేశ్వరి, కమల, వసంత, కృష్ణవేణి, రైతుకూలి జిల్లా నాయకులు హర్ష, నర్సింగ్, పివైఎల్ మండల కార్యదర్శి తోటకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నూత వధువరులను ఆశీర్వదించినసొసైటి ఛైర్మన్

టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాంపురం పంచాయతీలో గురువారం జరిగిన కులాంతర వివాహానికి బేతంపూడి సొసైటి ఛైర్మన్ లక్కినేని సురేందర్‌రావు పాల్గొన్ని నూత వధువరులను ఆశీర్వదించారు. బోడ రంగ, రమేష్, వెంకటేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

టేకులపల్లి,ప్రభాతవార్త:

ఈ నెల 15న జరిగే సేవాలాల్ మహరాజ్ జయంతోత్స వాల కరపత్రంను మండల తహశీల్దార్ ఎల్.వీరభద్రం గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవాలాల్ మహరాజ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఇస్లావత్ నామానాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.




## లయన్స్ సేవలు బాగున్నాయి

వైరా, ఫిబ్రవరి02,ప్రభాతవార్త:



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు ఉపయోగకరంగా ఉన్నాయని 1వ వార్డు కౌన్సిలర్ మరికంటి దేడీకుమారి అన్నారు. 1వ వార్డులో బిసి కాలనీ నందు 10వ రోజు లయన్ గద్దె నీరజ అందించిన నిత్య ఉచిత అల్పాహారాన్ని ఆమె వార్డులో 200 మంది ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు సమాజంలో ఎంతో ఉపయోగపడుతున్నాయని, చేస్తున్న క్లబ్ సేవలు బాగున్నాయని ఆమె అన్నారు. అల్పాహారం అందించడం పట్ల ఆమె అభినందన తెలియజేశారు.సేవా కార్యక్రమాల్లో కౌన్సిలర్‌గా నావంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, రాయల కృష్ణారావు, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

వైరా, ఫిబ్రవరి02,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ 2వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంధత్వం నుండి రక్షణ పొందాలని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ జైపాల్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం, ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, దృష్టిలోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో పెట్టుకొని వారి కళ్ళల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం పేరుతో ప్రజలందరి కళ్ళ పరీక్షలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, కర్నాటి హనుమంతరావు, ఏదునూరి శ్రీను, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

ఇల్లెందు, ప్రభాతవార్త :



విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈనెల 3 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించే విధంగా ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రతిపాదించాలని వారు కోరారు. 30 శాతం నిధులు కేటాయించడం ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్‌మెంట్ లాంటివి పరిష్కరించ వచ్చని తెలిపారు. విద్యారంగ బోధన, బోధనేతర సిబ్బందికి సంక్షేమ హాస్టల్లో అధికారులకు, వర్కర్లకు జీతభత్యాలు అందించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జె.గణేష్, మండల కార్యదర్శి ప్రవీణ్, ప్రభాకర్, సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ మహాసభలను జయప్రదం చేయండి

టేకులపల్లి,ప్రభాతవార్త:

ఈ నెల 4న గోదావరిఖనిలో జరిగే తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం ఇఫ్టూ 11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏరియా కార్యదర్శి రాయల కోటిలింగం కార్మికులకు పిలుపు నిచ్చారు. గురువారం కోయగూడెం ఓసి కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వినోద్, సమ్మయ్య, ఎం.పుల్లయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్‌సి ముందు ఆశా కార్యకర్తల ధర్నా

బడ్జెట్‌లో ఆశాల సమస్యలు

పరిష్కరించాలని డిమాండ్

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తలు పలు డిమాండ్ల సాధనకై గురువారం ధర్నా నిర్వహించారు. సిఐటియు అనుబంధ ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి అనంతరం వైద్యాధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తాము పనిచేసే గ్రామాల్లో ప్రజలకు రేయింబవళ్ళు వైద్య సేవలు అందిస్తున్నప్పటికి ఫిక్సిడ్ వేతనం, చట్టబద్ధమైన సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించక పోవడం అన్యాయమని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ బద్రత కల్పించాలని, ప్రసూతి సెలువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి, సమత, నాగమణి, విష్ణుకుమారి, విజయలక్ష్మి, బూదెమ్మ, లక్ష్మి, రమణ, వెంకాయమ్మ, చిలకమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.




## షిర్డీసాయి పాదుకలు దర్శించండి

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



షిర్డీసాయిబాబా వారి దివ్యపాదుకలు శనివారం స్థానిక మండలంలోని ముష్టిబండ, వడ్లగూడెం రహదారి మధ్యలో స్వయంభూగా వెలసిన దుర్గామల్లేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న రంగనాథ స్వామి ఆలయానికి రానున్నట్లు ఆలయకమిటీ సభ్యులు గురువారం తెలిపారు. రంగనాథ స్వామి ఆశ్రమ స్వామిజీ మాట్లాడుతూ శ్రీ షిర్డీ సాయిబాబా వారు స్వయంగా ధరించిన పాదుకలు,కఫ్నీ వస్త్రములు ఈ నెల 4 వతేదీన ఉదయం 10 గంటలనుండి, మధ్యాహ్నం 12.30 వరకు భక్తుల దర్శనార్ధం ఆశ్రమంలో ఉంచనున్నట్లు తెలిపారు. మండల పరిసర ప్రాంతాలలో ఉన్న షిర్డీ సాయి భక్తులు స్వయంగా దర్శించుకోగలరని ఆయన కోరారు.

## శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి కళ్యాణం తిలకించండి

దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు జరుపతలపెట్టిన శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి కళ్యాణ వేడుకలను భక్తులు కనులారా తిలకించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అడపా రామకృష్ణ గురువారం పేర్కొన్నారు. ప్రతి పౌర్ణమి తిథి నాడు స్థానిక మండలంలోని గొర్రెగుట్ట ఆలయంలో స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దివ్య కళ్యాణ వేడుకలను యావన్మంది భక్తులు కన్నులారా తిలకించి స్వామి వారి కృపను పొందాలని కోరారు. ప్రతి పౌర్ణమికి జరిగే ఈ వేడుకలను చుట్టు ప్రక్కల భక్తులు తరించి తమ కోర్కెలను తీర్చుకోవడం ఆనవాయితీగా మారిందని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటలనుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారని ఆలయ అర్చకులు విజయసారథి పేర్కొన్నారు.

## ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనంను పెంపొందించాలి

### హరిత హారంతో ఆహ్లాదకరమైన వాతావరణం

### ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా

కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనంను పెంపొందించాలని ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా కోరారు.కామేపల్లి మండలం పాతలింగాలలో సర్పంచ్ కిన్నెర నాగయ్య,కార్యదర్శి మోహన్,ముచ్చర్లలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,కార్యదర్శి బి.రవికుమార్ పంచాయతీ ట్యాంకర్ల ద్వారా ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు నీళ్లు అందిస్తున్న ప్రక్రియను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలతో ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు లభిస్తుందన్నారు.పచ్చదనంను మరింతగా పెంచడం పర్యావరణాన్ని పరిరక్షించడం,కాలుష్యాన్ని నియంత్రించడం అందరి లక్ష్యం కావాలన్నారు. పంచాయతీ,ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మామునూర్ ఏసిపిగా తాటికాయల కృపాకర్

వరంగల్ క్రైం, ప్రభాతవార్త :




తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన బదిలీల్లో భాగంగా మామునూర్ నూతన ఎసిపిగా తాటికాయల కృపాకర్ నియిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాటికాయల కృపాకర్ గతంలో ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహించడమే కాకుండా ఉమ్మడి జిల్లా వాస్తవ్యుడుగా ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడే. ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పెండింగ్ పిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రానున్న ఎన్నికల దృష్ట్యా ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు శాఖకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేల నడుచు కోవాలని అన్నారు. నగరంలో ప్రభుత్వ నిషేదిత గుట్కా తంబాకు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పధార్థాలు ప్రభలిల్ల కుండా కట్టుదిట్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, భూకబ్జా దారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పిర్యాదు వచ్చిన వెంటనే సమగ్ర ఇవారణ చేసి నిందితులపై కేసులు నమోదు చేసి భాదితులకు న్యాయం చేయాలని సూచించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌ఎచ్‌వోలతో పాటు అదనపు కమీషనర్‌లతో ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహించి లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ క్రైం అన్ని విభాగాల్లో చర్చలు జరిపి నేర నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ఔన్నత్యానికి నిదర్శనం

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 02:

భారతీయ జనతా పార్టీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ఔన్నత్యానికి అసమానతలు రూపు మాపడానికి నిధర్శనం అని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ విడుదల చేసిన సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఓ మహిళ అధ్యక్షతన నడుస్తున్న భారత దేశంలో మరో మహిళ దేశ భవిష్యత్తును తిరగరాసే బడ్జెట్ తయారు చేశారని అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఓ ప్రాంతానికో ఓ వర్గానికో ఓ రాష్ట్రానికో కాదని దేశ భవిష్యత్తును ఆదాయ వనరులను కాపాడడానికి రూపొందించిందని అన్నారు. విదేశీ దిగుమతులను తగ్గించి స్వదేశంలో వ్యాపార వాణిజ్యాలను సవదేశీ మార్కెట్‌ను పెంపొందించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. సామాన్యులు వాడే ఎలక్ట్రిక్ వాహనాలు, టివిలు, సెల్‌ఫోన్స్, కెమెరాల లాంటి వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అందుకు నిదర్శనం నిన్న లాభాల్లో ముడిసిన సెన్సెక్స్ మార్కెట్ విధానాన్నా చూస్తె అర్ధం అవుతుందని అన్నారు. ప్రతి పక్షాలు వామ పక్షాలు ఎప్పుడూ కేంద్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశ పెట్టినా వారు వేలెత్తి చూపెట్టడం ఖండించడం తప్పా మరొకటి తెలియదని అన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుక

దమ్మపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మందలపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఆలయ నిర్మాణ దాతలు గారపాటి సూర్యనారాయణ-అనురాధ దంపతులు, పర్వతనేని ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఆలయంలో పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయానికి దమ్మపేటకు చెందిన బాలకృష్ణ రూ.25వేల విలువ చేసే ఐరన్‌గ్రిల్, మందలపల్లికి చెందిన తుపాకుల కనకయ్య రూ.25వేల విలువ చేసే రేకుల షెడ్‌ను, మరీదు నర్సింహారావు భక్తుల సౌకర్యార్థం వంటషెడ్డు నిర్మాణం చేయడం జరిగింది. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వార్షికోత్సవ వేడుకలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సిపిఐ నిరసన

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సిపిఐ నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. గురువారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్దం చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదరి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు కూలీలకు అనుకూలంగా ఉండే ఉపాధిహామి పథకం 30శాతం కోత విధించడం సామాన్య ప్రజానీకానికి నష్టమేనని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ధనిక వర్గానికి కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ తరుపున కేంద్ర పభుత్వపై బలమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మాంచాల రమ, మాంచాల తిరుపతి, అదరి రమేష్, కృష్ణారెడ్డి, రావుల తిరుపతి, శ్రీనివాస్, ఉమ, సన్న, తదితరులు పాల్గొన్నారు.




# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు

*వైరా, ఫిబ్రవరి02,(ప్రభాతవార్త):*

ఫిబ్రవరి3 నుండి జరిగే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో చర్చించి ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సిఐటియు వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని వైద్య అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ ఫిబ్రవరి3 నుంచి జరిగే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో చర్చించి ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని, కంటి వెలుగుకు అదనంగా బిల్లులు



చెల్లించాలని, కరోనా రిస్క్ పెండింగ్ అలవెన్సులు చెల్లించాలని, ఆరు నెలల పిఆర్‌సి ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి16న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగేంద్ర, పద్మ, అమృత, గీత, రేణుక, మల్లేశ్వరి, సుజాత, ప్రమీల, నాగమణి, సావిత్రి, వెంకటరమణ, ప్రేమలీల, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏసిడి చార్జీలు వెంటనే రద్దు చేయాలి: బొంతు రాంబాబు

*వైరా, ఫిబ్రవరి02,(ప్రభాతవార్త):*

విద్యుత్ ఏసిడి చార్జీలు రద్దు చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డిఈ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 సంవత్సరం నుండి క్యాటగిరి ఒకటి మీటర్లకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గతంలో లేనివిధంగా అదనంగా ఏసిడి చార్జీలను వసూలు చేసూనత పేద, మధ్యతరగతి ప్రజలు పైన భారాలు మోపుతుందని, మళ్లీ తెలంగాణలో తిరిగి దీపాలు పెట్టుకునే పరిస్థితి దాపరించిందని అన్నారు. 24గంటలపాటు నిరంతరాయంగా కరెంటు ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ ఇప్పుడు అదనపు చార్జీల పేరుతో పన్నుల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. విద్యుత్ ఏసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్ట కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు బోడపట్ల రవీందరర్, మచ్చా మణి, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, మల్లెంపాటి ప్రసాదరావు, పాపగంటి రాంబాబు, ఒర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, పల్లెబోయిన కృష్ణ, ఇమ్మడి సుధీర్, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కోతలకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

*వైరా, ఫిబ్రవరి02,(ప్రభాతవార్త):*



విద్యుత్ కోతలకు నిరసనగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించాలని అదనపు ఏసిడి బిల్లును రద్దు చేయాలని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో విదునయత్ కోతలను వెంటనే ఎత్తివేయాలని రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించాలని, అదనపు ఏసిడి బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతల వలన రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోయి నష్టపోయే ప్రమాదంఉ ందని రైతులకు త్రీఫేస్ కరెంటు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఇంచార్జి నెల్లూరు కోటేశ్వరరావు, వైరా టౌన్ ఇంచార్జి విజయరెడ్డి, ఏలే భద్రయ్య, వెంకటకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండకొడిమ గుట్టపై మట్టి తోలకాలను అడ్డుకున్న రైతులు

*వైరా, ఫిబ్రవరి02,(ప్రభాతవార్త):*



వైరా మండలంలో గ్రామ సమీపంలోని గుట్టపై అనుమతి లేకుండా మట్టి తోలకాలు నిర్వహిస్తున్నారని రైతులు గ్రామస్థులు గురువారం అడ్డుకున్నారు. గుట్టపై పనిచేస్తున్న జెసిబిలను టిప్పర్లను నిలుపుదల చేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాల కాలం నాటి గుట్టను కొంతమంది వ్యక్తులు ప్రభుత్వం ద్వారా లీజుకు తీసుకున్నామని చెప్పి జెసిబిలు టిప్పర్లతో అక్రమంగా మట్టి తోలకాలు నిర్వహిస్తున్నారని అన్నారు. గుట్టపై ఫారెస్ట్ అధికారులు చెట్లు నాటి పెద్ద వృక్షాలు చేశారని వాటిని తొలగించి ఇష్టారాజ్యంగా మట్టి తోలకాలు నిర్వహిస్తున్నారని, వీటిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామసభలో ఎలాంటి అనుమతులు లేకుండానే గుట్టను తొలగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు గుట్టపై యేసుక్రీస్తు శిలువను నాటి ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రార్ధనలు నిర్వహిస్తున్నారని మట్టితో తోలకాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. ఫారెస్ట్ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా లక్షలాది రూపాయలతో నాటిన మొక్కలను సైతం తొలగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో పూజలు నిర్వహించిన బానోతు మదన్‌లాల్

*వైరా, ఫిబ్రవరి02,(ప్రభాతవార్త):*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడు కాల్వ గట్టు వద్ద ఉన్న షిరిడి సాయి మందిరంలో గురువారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయల కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు షిరిడి సాయిబాబా ఆలయానికి వచ్చిన బానోతు మదన్‌లాల్‌కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ చిత్తారు నాగమ్మ: పోతినేని సుదర్శన్‌రావు

*వైరా, ఫిబ్రవరి02,(ప్రభాతవార్త):*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామం సిపిఐ(ఎం) మహిళా శాఖ సీనియర్ సభ్యురాలు చిత్తారు నాగమనమ సంతాప సభ మచ్చా మణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వరనగ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అమరజీవి కామ్రేడ్ చిత్తారు నాగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ జీవితాంతం పార్టీ ఇచ్చిన కార్యక్రమానికి నికరంగా నిలబడి నిబద్ధతతో తుదిశ్వాస విడిచే వరకు పనిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు చిత్తారు నాగమ్మ అన్నారు. జీవితాంగం నిబద్ధతతో పనిచేయించే గొప్పతనం కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతానికి ఉందన్నారు. నేడు దేశంలో ప్రజలపై జరుగుతున్న అఘాయిత్యాలు,



అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని ఎండగట్టడానికి సంఘం, పార్టీ ఇచ్చిన పిలుపులో భాగస్వామ్యం అవుతూ చివరి వరకు పనిచేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రజా ఉద్యమాలను నిర్మించడమే ద్వారా చిత్తారు నాగమ్మకు మనం ఇచ్చే నిజమైన నివాళులు అని, అలాంటి ముఖ్య కర్తవ్యం మనందరి ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, చింతలచెరువు కోటేశ్వరరావు, వైరా పట్టణ, రూరల్, ఏన్కూరు మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం, కారేపల్లి సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్‌రావు, మాచర్ల భారతి, దొంగల తిరుపతిరావు, మెరుగు రమణ, మల్లెంపాటి రామారావుఉ, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వర్‌రావు, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, పైడిపల్లి సాంబశివరావు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరావు, సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, కొణిదెన కోటేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, బాజోజి రమణ, ఇమ్మడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ ప్రధాన కార్యదర్శిగా గుగులోతు ప్రసాద్

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2*



సింగరేణి మండలం పాత కమలాపురంకు చెందిన గుగులోతు ప్రసాద్ ఖమ్మం జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ గురువారం జిల్లా అధ్యక్షులు మత్రునాయక్ నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి రంజిత్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతంగా చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అనితాబాయి, జిల్లా అద్యక్షులు మత్రునాయక్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## ఆరోగ్య ఉపకేంద్రాలు నిర్మాణానికి స్థలాలు గుర్తింపు

కల్లూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతనంగా రూ. 20 లక్షల నిధులతో ఆరోగ్య ఉప కేంద్రాలు పెద్దకోరుకొండి, చెన్నూరు, కల్లూరు ఏ. కల్లూరు బి ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు కాగా వాటి నిర్మాణానికి గురువారం స్థలాలు గుర్తించినట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. తదుపరి సమాచారమును జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవ్యకాంత్, ఆర్ఐ అన్వర్‌లు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో పడి రైతులు గల్లంతు

కల్లూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని కప్పలబంధం గ్రామానికి చెందిన రైతులు లక్కిరెడ్డి రామిరెడ్డి (44), గుర్రాల లక్ష్మారెడ్డి (57), షేక్ పుల్లాసాహెబ్‌లు కలిసి సైఫన్లకు నీరు పోసేందుకు కాలువలో గురువారం సాయంత్రం దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి గల్లంతయ్యారు. వీరిలో షేక్ పుల్లాసాహెబ్‌ను స్థానికులు రక్షించారు. మృతదేహాల కోసం వెతుకులాట పోలీస్‌శాఖ, స్థానికులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధికారులకు మృతదేహాలు దొరికేందుకు నీటి సరఫరాను తగ్గించాలని ఆదేశించారు. దీంతో సాగర్ నీరు మధిర బ్రాంచికి వదిలారు. కప్పలబంధం గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. రైతులు తమ పొలాలను రక్షించుకునేందుకు సైఫన్లకు నీరు పోసేందుకు కాలువలోకి దిగగా ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతు కావడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

## అనాధ పిల్లలకు చేయూత దైవసేవతో సమానం

పెనుబల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త




అనాధ పిల్లలకు చేయూత దైవసేవతో సమానం అని మండల పరిధిలోని ఉప్పలచలక కస్తూరిభా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం సత్తుపల్లి నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ, హైద్రాబాద్ ఆశ్రిత సొసైటి, డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అనాధ విద్యార్ధులకు అవసరమైన బ్లాంకెట్స్, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, క్రేయాన్స్, స్కెచ్‌పెన్స్, స్కేల్స్, ఎరైజర్స్, మార్కర్లతో పాటు సోప్స్, పౌచ్‌లు, పాఠశాలకు ఆక్సీ మీటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గాదె నరసింహారెడ్డి, తోట కిరణ్, సంస్థ డైరెక్టర్లు బొల్లిపోగు సురేష్, గాదె నాగు, సంబారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌పై నీ ఆరోపణలు అర్ధరహితం

### - పొంగులేటికి టీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి

తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



నిన్నటివరకు టీఆర్ఎస్ పార్టీలో ఉండి కేసీఆర్‌ను పొగిడిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు పార్టీ అధ్యక్షుడిపై విమర్శలు చేయడం అర్ధరహితమని టీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని తన నోటితో పొగిడి, తనకు సముచిత స్థానం ఇవ్వలేదని అవాకులు, చవాకులు మాట్లాడడం సరైన పంథా కాదన్నారు. గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్ధులకు చేసిన ద్రోహం వల్లే పార్టీకి తీరని నష్టం జరిగిందని, వ్యాపార ధోరణితో వ్యవహరించడం వల్లే వెన్నుపోటు దారులకు పార్టీలోనే కాదు, ప్రజాక్షేత్రంలోనే ఉండకూడదని టీఆర్ఎస్‌పై భవిష్యత్తులో అసత్య ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు, డి.వెంకట్‌లాల్ హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల వెంకటేశ్వర్లు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పద్దం కోటిరెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, చల్లా నాగులు, తేలూరి రఘు, గుండ్ల నాగయ్య, రుద్రాక్ష బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వెంకటగిరిలో కంటి వెలుగు ప్రారంభం

తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి దొడ్డా శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, వైద్యాధికారి రత్న మనోహర్, ఉప సర్పంచ్ దిరిశాల నరేష్, సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల రైతు బంధు సమన్వయ సమితి కోఆర్డీనేటర్‌గా పెనుకుల తిరుపతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల రైతు బంధు సమన్వయ సమితి నూతన కోఆర్డినేటర్‌గా చిగురుమామిడి గ్రామానికి చెందిన పెనుకుల తిరుపతిని కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రోజున నియమించినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాలు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ పెనుకుల తిరుపతిని అభినందిస్తూ నియామకపు పత్రాన్ని అందజేశారు. తన నియామకం పట్ల సహకరించిన బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, కత్తుల రమేష్, బెజ్జంకి రాంబాబు, ఎస్‌కే సిరాజ్, ఆకవరంమఠం శివప్రసాద్, నాగెల్లి రాజిరెడ్డి తదితరులు తిరుపతిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. గతంలో పదవిలో ఉన్న మండల కోఆర్డినేటర్ బద్దం నర్సింహారెడ్డిని తొలగించి వారి స్థానంలో నూతనంగా పెనుకుల తిరుపతిని నియమించినట్లు సమాచారం.

## షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన మిరాల రాజుకు చెందిన నివాస గృహం గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయ్యింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం జరుగడంతో ఆస్తి నష్టం వాటిల్లింది. విద్యుత్ షార్ట్ సర్క్యూ యట్ జరగడంతో నివాసంలోని గ్యాస్ సిలెండర్లకు కూడా నిప్పు అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడటంతో సమీపంలోని ప్రజలు మంటలు అర్పి వేసే ప్రయత్నం చేశారు. అలాగే అగ్ని మాపక కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం అందించడంతో హుటాహుటిన చేరుకొని మంటలను ఆర్పివేశారు.

## పేదలకు అభయహస్తం సిఎం సహాయ నిధి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్యంతో బాధ పడుతున్న పేదలకు అభయ హస్తం సిఎం సహాయ నిధి అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం క్యాన్సర్‌తో బాధ పడుతున్న ననూమాల అశోక్ 1.50లక్షల రూపాయల ఎల్ఓసిని చెక్కును ఎమ్మెల్యే జనగామలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో దాదాపు నాలుగు కోట్ల రూపాయల మేర పేద అనారోగ్య బాధితులకు సిఎం సహాయ నిధి కింద మంజూరు చేయించామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, దాతు శ్రీనివాస్, జడ్పిటిసి ఆముల నారాయణ, నాయకులు గంగ శ్రీనివాస్, జనగామ నర్సయ్య, తోకల రమేష్ తదితరులున్నారు.

## డిజిఎంఎస్‌కు సమస్యపై మొర పెట్టుకున్న విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఓసిపి 5 ప్రాజెక్ట్‌లో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల కారణంగా వస్తున్న దుమ్ము, దూళి, కాలుష్యంతో ఎదుర వుతున్న ఇబ్బందులను 11వ డివిజన్ కార్పొరేటర్ పెదెల్లి తేజశ్వి ప్రకాష్‌తో కలిసి ఆ డివిజన్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులు డిజిఎంఎస్ కమలేష్ వర్మకు వివరించారు. కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదుతో డిజిఎంఎస్ ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను సందర్శించిన సందర్భంగా ఆయనకు విద్యార్థులు సమస్యలను వివరించారు. బ్లాస్టింగ్‌ల వల్ల వెలువడుతున్న దుమ్ము, దూళి, విషవాయువులతో దురద, చర్మ వ్యాధులు వస్తున్నాయని, కళ్లు మండుతున్నాయని, ఊపిరి ఆడటం లేదని, జ్వరాలు వచ్చి స్కూల్‌కు వెళ్లలేని పరిస్థితి ఉందని, తినే తిండిలో, తాగేనీటిలో, వేసుకున్న బట్టలపై దుమ్ము పడి అవస్థలు పడుతున్నామని తెలిపారు. దీనికి స్పందించిన ఆయన సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి తక్కువ మోతాదుతో బ్లాస్టింగ్‌లు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## మండల రైతు బంధు సమన్వయ సమితి కోఆర్డీనేటర్‌గా పెనుకుల తిరుపతి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల రైతు బంధు సమన్వయ సమితి నూతన కోఆర్డినేటర్‌గా చిగురుమామిడి గ్రామానికి చెందిన పెనుకుల తిరుపతిని ఒడితెల సతీష్‌కుమార్ పెనుకుల తిరుపతిని అభినందిస్తూ నియామకపు పత్రాన్ని అందజేశారు. తన నియామకం పట్ల సహకరించిన బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌లకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

# రావెళ్ళ ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

-మండల సిపిఎం కార్యదర్శి

కేవి రామిరెడ్డి పిలుపు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు అమరజీవి రావెళ్ళ సత్యనారాయణ ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రావెళ్ళ సత్యనారాయణ వర్ధంతి సభ ఆపార్టీ నాయకుడు కేవి చారీ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన అమరజీవి రావెళ్ళ సత్యనారాయణ అని ఆయన కొనియాడారు. అమరజీవి రావెళ్ళ సత్యనారాయణ ఆశయాలు సాధించాలంటే పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన సిపిఎం శ్రేణులు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలు చేయాలని ఆయన చెప్పారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం ఇజిఎస్ నిధులను తగ్గించడం అన్యాయమని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి పేరుతో విద్యుత్ అదనపు చార్జీల భారంను విద్యుత్ వినియోగదారుల పైన మోపడం అన్యాయమని ఆయన అన్నారు. ప్రజలను సమీకరించి పోరాటాలు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మార్తి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, రాంమూర్తి, భాస్కరరావు, శేషుబాబు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*అశ్వాపురం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త*




మండలపరిధిలోని మొండికుంట,పరిసర ప్రాంతాల ప్రజలు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని సర్పంచ్ మ ర్రి మల్లారెడ్డి తెలిపారు.గురువారం ఆయన మొండికుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార ్యక్రమాన్ని సందర్శించి స్వయంగా కంటిపరీక్షలు చేయించుకున్నారు.ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార ్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉచిత మందులు,కళ్ళద్దాలు పొందాల న్నారు. ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

# ముచ్చర్లలో విజయవంతంగా ముగిసిన కంటి వెలుగు శిబిరం

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్లలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది.శిబిరంలో పాల్గొన్న వారికి కంటి పరీక్షలను డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ఇవో బి.దూప్‌సింగ్ సారథ్యంలో నేత్ర వైద్య సహాయకులు,వైద్యసిబ్బంది పరీక్షలు చేశారు.అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు.శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకుని అంధత్వం నుంచి రక్షణ పొందిన గ్రామస్తులకు,విశేష కృషి చేసిన వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలకు,ప్రజాప్రతినిధులకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య సహాయకురాలు సంపూర్ణ, హెల్త్ సూపర్‌వైజర్ నరేందర్ నాయక్, ఎఎన్ఎంలు చంద్రిక,బూలమ్మ,హెల్త్ అసిస్టెంట్ శ్రీను,పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్,పంచాయతీ సిబ్బంది అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మెన్ శ్వేతాను సన్మానించిన ముచ్చర్ల సర్పంచ్

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయతీ సర్పంచ్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన శ్వేతాకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.అదే విధంగా సోదరుడు జాటోత్ సూర్యం మార్కెట్ కమిట్ డైరెక్టర్‌గా నియమితులైనందుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపిడివో, ఎంపివో

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం బర్లగూడెంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా,ఎంపివో జివిఎస్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా శిబిరం నిర్వహణ,సిబ్బంది పనితీరు, సదుపాయాలు,గ్రామస్తుల హాజరు,కంటి అద్దాల పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలు సలహాలు,సూచనలు చేశారు. అనంతరం శుక్రవారం నుంచి నెమలిపురి పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం కానుండటంతో శిబిరం ఏర్పాట్లను కూడా పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన,హెచ్ఇవో బి.దూప్‌సింగ్,నేత్ర వైద్య సహాయకులు రాజశేఖర్, సర్పంచ్ విజయమోహన్,పంచాయతీ కార్యదర్శులు విజయ,కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజన వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

బిల్లులు చెల్లించి ఆదుకోవాలి

సిఐటియు మండల కన్వీనర్ ఉప్పతల వెంకన్న

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

ప్రభుత్వం మధ్యాహ్నా భోజన వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ ఉప్పతల వెంకన్న,మండల నాయకులు నరాటి నాగేశ్వరావు డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం కొత్తలింగాలలో గురువారం నిర్వహించిన మధ్యాహ్నా భోజన వర్కర్ల మండల మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు. బిల్లులు,పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించి ఆదుకోవాలని అన్నారు.లేని యెడల ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం సంఘ నూతన కమిటిన్ని ఎన్నిక చేశారు.ఈ మహాసభలో సంఘ ప్రతినిధులు జయమ్మ,గోవిందమ్మ,బుచ్చమ్మ,ముత్తమ్మ,స్వరూప,నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.






# పైనంపల్లి పిఏసిఎస్ గోడౌన్‌ను సందర్శించిన నాబార్డ్ సిఎం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



పైనంపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతనంగా నిర్మించిన 300 ఎంటి గోడౌన్‌ను గురువారం నాబార్డ్ జిఎం వెంకటేష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నాబార్డ్ జిఎం వెంకటేష్‌ను పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. ఖమ్మం నాబార్డ్ డిడి ఎం.సుజిత్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ సిఎం వెంకటేశ్వర్లు, కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఇందు, అసిస్టెంట మేనేజర్ గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

-మండల బిజేపి ఇంచార్జ్ నాగేశ్వరరావు వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



బిజేపి పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బిజేపి పార్టీ నేలకొండపల్లి మండల ఇంఛార్జ్ నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి గ్రామం నందు ఆయన పోలింగ్ బూత్‌ల వారీగా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కాలువలో పడి మహిళ మృతి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామంకు చెందిన ఆలకుంట సుగుణమ్మ (56) అనే మహిళ ఎన్ఎస్‌పి కాలువలో బట్టలు ఉతకడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారి నీళ్ళల్లో పడి మృతి చెందినట్లు గురువారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. మృతురాలు సుగుణమ్మకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

# ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ లూసీ

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్లలో ఉపాధిహామీ పథకం పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,ఏపివో అద్దంకి శ్రీరాణి,పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ గురువారం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి పథకంను కూలీలు,ముఠామేస్త్రీలు,పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పథకం పేదల పాలిట వరం అన్నారు. కూలీల భాగస్వామ్యంను పెంపొందించుటకు,పథకంను పటిష్టంగా అమలు చేసేందుకు తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్చు మంజుల,వరికొల్లు సైదులు, కూలీలు, ముఠామేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 – ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందడానికి ప్రజలు తప్పనిసరిగా ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం ఐడీవోసీలో మినీ సమావేశ మందిరంలో ఆధార్ అప్‌డేట్ ప్రక్రియపై జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలు సులభంగా పొందేందుకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి సరి అన్నారు. ఆధార్ ఆధారంగా సేవలు కొనసాగుతున్నాయని సూచించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో రానున్న నెల రోజుల్లో ఆధార్ కేంద్రాలు ఏరత్పుటు చేయాలని సూచించారు. ఆరు సంవత్సరాలు ఉన్న చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆధార్ కార్డు జనరేట్ చేయాలని ఆదేశించారు. ఐడీవోసీ కారానయలయంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని డీఆర్‌వోకు సూచించారు. ప్రతీ పది సంవత్సరాలకు ఒక సరి ఆధార్ అప్‌డేట్ చేయాల్సి వసునతందని, తప్పనిసరిగా ప్రజలందరూ ఆధార్ అప్‌డేట్ చేపించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపే వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మదుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఎంహెచ్‌వో శిరీష, వెల్ఫేర్ అధికారి లెనీనా, డీఈవో ప్రసాద్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, అదనపు ఎస్పీ నందీరాం, ఏవో గన్యా, పోస్టల్ పర్యవేక్షకులు ఆర్.సంతోష్, ఈడీఎం విజయసారధి, అనీల్‌రెడ్డి, వినయ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ కేంద్రాలను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**



**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్వాడి పాఠశాలలను అనేక రకాలైన వసతి సౌకర్యాలు కల్పించి మోడల్ అంగన్వాడి స్కూల్‌గా మార్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. బుధవారం రాత్రి ఐటీడీఏ సమావేశ మందిరంలో 09 మారుమూల మండలాలలో నడపబడుతున్న 77 అంగన్వాడి సెంటర్లకు, ప్రధాన మంత్రి ఆది ఆదర్శ్ గ్రామీణ యోజన పథకం కింద మౌలిక వసతులు కల్పించడానికి, టెండర్ల ద్వారా వివిధ రకాలైన సామాగ్రిని ఎంపిక చేసి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసే వస్తువుల యొక్క టెండర్ ప్రక్రియను ఏడు ఏజెన్సీల నుండి తీసుకువచ్చిన సామాన్లను ఆయన పరిశీలించి టెండర్ ప్రక్రియ ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల లోపు వ్యయంతో పిల్లలకు సంబంధించిన 16 రకాల ఆట వస్తువులు, చిన్నారులు కూర్చునే కుర్చీలు, వారికి అనుకూలంగా ఉండే టేబుల్స్, అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ స్త్రీలు బాలామృతం సులువుగా తీసుకోవడానికి వారు కూర్చునే విధంగా అనువైన కుర్చీలు, అంగన్వాడీ సెంటర్లలో ఆహార పదార్థాలు స్టోరేజ్ చేసుకోవడానికి బీరువాలు, వంటలు వండడానికి సంబంధించిన సామాన్లు అనగా స్టీమ్ కుకర్లు, కోడిగుడ్లకు సంబంధించిన ట్రేలు మొత్తం ఏడు రకాల వస్తువులతో పాటు అంగన్వాడి సెంటర్ల రిపేరు, అంగన్వాడి సెంటర్ పర్మినెంట్‌గా ఉన్న భవనాలలో టీవీలు, అంగన్వాడి సెంటర్లను మోడల్ స్కూల్స్‌గా తయారు చేసే విధంగా పలు రకాల పెయింటింగ్స్‌ను, టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. టెండర్ ప్రక్రియలో ఖరీదైన మన్నికైన వస్తువులనే ఎంపిక చేసామని, వీటిని త్వరలో ఏజెన్సీల ద్వారా 77 అంగన్వాడి సెంటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సలోమి, ఎం.లక్ష్మీప్రసన్న, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ నుండి వచ్చిన ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.





## నిర్దేశించిన కంటి వెలుగు లక్ష్యాలను పూర్తి చేయాలి

**-డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జి.మాలతి వెల్లడి**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
నిర్దేశించిన కంటి వెలుగు లక్ష్యాలను వైద్య సిబ్బంది తప్పని సరిగా పూర్తి చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ జి.మాలతి ఆధేశించారు. కంటి వెలుగు శిభిరంకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆమె చెప్పారు. గురువారం నేలకొండపల్లి గ్రామం నందు పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిభిరంను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. కంటి వెలుగు శిభిరంలో ప్రతి టేబుల్ వద్దకు ఆమె వెళ్ళి తనిఖీ చేసారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కంటి వెలుగు వైద్య శిభిరంలో వైద్యులు, పిఎంవోలు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లు అందుబాటు లో ఉండి రోగులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను ఇవ్వాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు డాక్టర్ మణిబాబు, హెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## ప్రజారవాణా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత

**- మణుగూరులో సూపర్‌లగ్జరీ ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2:**



ప్రజారవాణా వ్య వస్థకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధా న్యతనిస్తు న్నారని ప్రభు త్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు సురక్షా బస్టాండ్ వద్ద మణుగూరు –హైద్రాబాద్ సూపర్‌లగ్జరీ ఆర్టీసీ బస్‌సర్వీసును ప్రారంభించి మాట్లాడారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషిచేయడం జరుగుతుందన్నారు. ప్రజా రవాణా ఆర్టీసీతోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం రవాణా రంగంలో నెలకొన్న పోటీ తట్టుకొని ముందుకు వెళ్లడంలో రాష్ట్రప్రభుత్వ సహకారంతో యాజ మాన్యం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. తొలుత బస్సులో ప్రయా ణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సూపర్‌లగ్జరీ బస్ ప్రత్యేక తలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయ కుమారి, మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ స్వామి, పీవీరెడ్డి, జేఎస్.రావు, రాంబాబు, టీఆర్‌ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న మాజీ ఎంపీ పొంగులేటి

**ఆలయం అభివృద్ధికి రూ.1లక్ష విరాళం**

**కరకగూడెం,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలో జరుగుతున్న సమ్మక్క,సారలమ్మ జాతరకు హాజరై వన దేవతలను దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పి చైర్మెన్ కొమరం కనకయ్య,ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం అభివృద్ధికోరకు 1 లక్ష రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ అద్యక్షులు చందా బిక్షపతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఆయన వెంటవున్నారు.